నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

పసిబిడ్డపై కొండంత ప్రేమ



కానిస్టేబుల్ బిడ్డను పలకరించిన రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పసిపిల్లలపై తనుకున్న మమకారాన్ని, ఆప్యాయతానురాగాలను మరోసారి చాటుకున్నారు. గురువారం మెదక్ జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన మంత్రి సురేఖ బయట ఓ సీనియర్ మహిళా కానిస్టేబుల్ చేతిలో పసిబిడ్డను చూసి, కాన్వయ్ ఆపి ఆమె దగ్గరకు వెళ్ళారు. ఎండగా వుండటంతో ఆ బాలుడికి మంచినీళ్ళు తాగించి, పసిబిడ్డ తల్లి వివరాలను ఆరా తీశారు. బాబు తల్లి కూడా తనతో పాటు విధులను నిర్వహిస్తున్నారని ఆమె చెప్పటంతో మంత్రి సురేఖ బాబు తల్లి, కానిస్టేబుల్ శ్రీలతను పిలిచి మాట్లాడారు. వారిద్దరిని తనతో పాటు కాన్వాయ్‌లో కలెక్టరేట్ కార్యాలయంలోకి తీసుకుని వెళ్ళారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ మహిళా కానిస్టేబుల్ పరిస్థితిని వివరించి మరోచోట డ్యూటీ వేయాలని ఆదేశించారు.

అంబులెన్స్‌లో డెలివరీ అయిన మహిళ

పురుడు పోసిన అంబులెన్స్ సిబ్బంది స్వామి, అసిఫ్ ఆశా వర్కర్ గౌరీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్న లక్ష్మీదేవి అంబులెన్స్‌లో తరలిస్తుండగా సాధారణ ప్రసవంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ధర్మారం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అంబులెన్స్ సిబ్బందిని ఆశా వర్కర్ గౌరీని వైద్యాధికారులు అభినందించారు.

టీఎస్ఎస్ఎస్ చైర్మెన్‌పై దాడి



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ యశ్వంత్ రెడ్డిపై డైరెక్టర్ దాడి చేశారు. గురువారం సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక డైరెక్టర్ వచ్చి దాడి చేయడంతో సొసైటీ చైర్మెన్ యశ్వంత్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గతంలో యశ్వంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, డైరెక్టర్ సత్యం ఇరువర్గాల మధ్య గతం నుండే గొడవలు ఉన్నట్టు తెలుస్తుంది.

ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవ

నవతెలంగాణ జహీరాబాద్

స్థానిక హస్పిటల్ నందు అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం సెప్టెంబర్ 25 అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా హయత్ హాస్పిటల్ చైర్మన్ ముహమ్మద్ షఫీయుద్దీన్ , డాక్టర్ ముహమ్మద్ అలీయుద్దీన్‌లు ఫార్మసిస్టులకు పూలమాల శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సయ్యద్ ఖవాజా, సయ్యద్ నవాజ్, రిజ్వాన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బెనజీర్ ఖనుమ్ గైనకాలజిస్ట్ కూడా ఫార్మాసిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

- జీఎంఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గుర్రపు మచ్చేందర్



నవతెలంగాణ- కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన చెవిటోల్ల రాములు పటాన్‌చెరువు నియోజకవర్గం పాశమైలారం ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గతవారం కంపెనీకి బైక్‌పై వెళ్తుండగా వాటర్ ట్యాంకర్ ఢీకొని రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకుడు జీఎంఆర్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఎన్ఆర్ఐ గుర్రపు మచ్చేందర్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం అందించారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితిని చూసి వెంటనే ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ఖేడ్ మండల తాజామాజీ జడ్పీటీసి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, సిర్గాపూర్ మండల రాజా మాజీ జెడ్పిటిసి రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలను యువ నేత సాగర్ సెట్కార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, సంతోష్ పటేల్, శివకాంత్ పటేల్, ఋషి రెడ్డి, మాణిక్యం చారి,గుత్తి రమేష్, గౌస్ చిస్తి,సాయి చరణ్, విట్టల్ రెడ్డి,భూపాల్, మారుతీ నాయక్, కేశ్వర్ రాజు, వైజనాథ్ తదితరులు పాల్గొన్నారు..

ఏరోస్పేస్ లోని ప్రతి విద్యార్థీ స్వీయ అనుభవం గడించాలి



పైలెట్ శిక్షణ కార్యా శాలలో స్పేస్ జెన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) కెప్టెన్ విగో

నవతెలంగాణ - పటాన్ చెరు

ఏరోస్పేస్ లోని ప్రతి విద్యార్థీ కనీసం ఒక నెల నుంచి మూడు నెలల వరకు ఇంటర్న్ షిప్ లేదా పరిశ్రమ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని స్వీయ అనుభవం గడించాలని స్పేస్ జెన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) కెప్టెన్ విగో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఫ్లైట్ సిమ్యులేటర్'పై ఒకరోజు పైలట్ శిక్షణా కార్యశాలను గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, శిక్షకునిగా స్పేస్ జెన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) కెప్టెన్ విగో పాల్గొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల మాట్లాడుతూ పైలటింగ్ సిస్టమ్స్ లో అనుభవం గడించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏరోస్పేస్ లోని ప్రతి విద్యార్థీ కనీసం ఒక నెల నుంచి మూడు నెలల వరకు ఇంటర్న్ షిప్ లేదా పరిశ్రమ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని స్వీయ అనుభవం గడించాలని సూచించారు. విద్యార్థులకు అనువైన పరిశ్రమలను గుర్తించి, వారితో సంప్రతింపులు జరిపి విలువైన శిక్షణావకాశాలను పొందాలన్నారు. అందుకు అవసరమైన సహకారాన్ని తాము అందిస్తామని భరోసా ఇచ్చారు. గీతమ్, హైదరాబాద్ లో ఏరోనాటికల్ సొసైటీ విద్యార్థి విభాగాన్ని ప్రారంభించాలని, అందుకు అవసరమైన రుసుములు సంస్థాగతంగా చెల్లిస్తామని విద్యార్థుల హర్షధ్వానల మధ్య హామీ ఇచ్చారు.పరిశ్రమ,విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంతో పాటు ఔత్సాహిక ఏరోస్పేస్ ఇంజనీర్ల కెరీర్ అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో తాను ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు కెప్టెన్ విగో తెలియజేశారు. ఈ రంగంలో ఆచరణాత్మక అనుభవం ప్రాధాన్యాన్ని వివరిస్తూ, తమ అకాడమీలో శిక్షణ పొందిన వారిలో 400 మంది వరకు పైలట్ గా ఎంపికయ్యారని, ఇటీవలి పాసింగ్ అవుట్ పరేడ్ లో ఇరవై మంది తమ విద్యార్థులున్నట్టు చెప్పారు. ఫ్లైట్ సిమ్యులేటర్ ను పరిచేయించడంలో కెప్టెన్ విగో గీతం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విమానం నిలిపిన ప్రదేశం నుంచి పైకి ఎగిరే వరకు మొత్తం ప్రక్రియను వివరించారు. విమానాన్ని నియంత్రించడం, ఎత్తులో ప్రయాణిస్తూ చేసే విన్యాసాలు, గాలిలో ఉండగానే ఇంజన్ ఆపి డిప్ స్టిక్ ల్యాండింగ్ చేయడం వంటివి చేసి చూపి ఫ్లైట్ సిమ్యులేటర్ అనుభవాన్ని విద్యార్థులకు కల్పించారు.తమ ఏరోనాటికల్ సొసైటీ ఆధ్వర్యంలో గీతం ఏరోస్పేస్ విద్యార్థులను ఎయిర్ ఇండియా, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, భారత వైమానిక దళం స్టేషన్ల సందర్శన ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ సందర్శనతో పాటు అక్కడి పైలట్లతో ముఖాముఖి సంభాషణను కూడా ఏర్పాటు చేస్తామని, విమాన నియంత్రణ, ల్యాండింగ్ పద్ధతులు, పారాచూట్ ద్వారా అధిక వేగాన్ని తగ్గించి, సులువుగా ల్యాండింగ్ చేయడం వంటివి స్వయంగా చూసే ఏర్పాటు చేస్తామన్నారు.తొలుత ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథులను స్వాగతించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్.కిషోర్ కుమార్ వందన సమర్పణతో ఈ కార్యశాల ముగిసింది.

10 నెలల్లో 5 గ్యారెంటీలు అమలు చేశాం

- పది నెలల్లో మెదక్ జిల్లాకు దాదాపురూ.12 వేల కోట్ల నిధులను అందించాం
- చెట్లను పెంచాలి- పర్యావరణాన్ని పరిరక్షించాలి
- త్వరలో రేషన్ కార్డ్, డిజిటల్ కార్డుల పంపిణీ
- మెదక్‌ను టెంపుల్, ఏకో టూరిజం హబ్‌గా తీర్చి దిద్దాలి
- పంట నష్టం నిధులు త్వరలో మంజూరు
- అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో మంత్రి కొండ సురేఖ





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని. త్వరలో అర్హులైన వారికి డిజిటల్ కార్డులను పంపిణీ చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అటవీ, దేవాదాయ ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు దాదాపు రూ.12 వేల కోట్లను వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం అందించామన్నారు. త్వరలో రేషన్, ఆరోగ్య తరహాలో డిజిటల్ కార్డులు అందించాలని ప్రభుత్వ నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూరిజంను అభివృద్ధి చేస్తామన్నారు. మెదక్‌ను టెంపుల్ ఏకొ టూరిజంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం నిధులు త్వరలో అందిస్తామన్నారు. జిల్లాను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దాలని ప్రజా సమస్యల పరిష్కరించాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని ఆదేశించారు. అనువైన అన్ని స్థలాలలో చెట్లను పెంచి సంరక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నార్మల్ డెలివరీలు ప్రభుత్వాసుపత్రిలో జరగాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఆగడాలను అరికట్టాలని ఎప్పటికప్పుడు వాటిని తనిఖీ చేయాలన్నారు. నూతన మెడికల్ కాలేజీ రావడం సంతోషమని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఎక్కడైనా మిగిలిపోయి ఉన్నా అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ చేయాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ ఎంతో గొప్పదన్నారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండరులు అందరికీ అందాలని, సబ్సిడీ ఎంతమందికి అందుతుందో వివరాలు తెలుసుకున్నారు. త్వరలో రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మలు పెట్టే ప్రదేశంలో పారిశుద్ధం , చదును చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీరో కరెంట్ బిల్లు విషయంలో లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు బస్సులు అందుబాటులో ఉండాలన్నారు. ధరణి పెండింగ్ కేసులను పరిష్కరించాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఏడుపాయల జాతరకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలని, ఏడుపాయల జాతరను రూ.100 కోట్లతో ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని, జిల్లాను వారసత్వ టూరిజంగా అభివృద్ధి చేయాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వడియారం అడవిని టూరిస్ట్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలని, నర్సాపూర్ అడవి ప్రాంతంలో కోతులు అడవి దాటకుండా పండ్ల చెట్లను పెంచాలన్నారు. రైతులకు ధాన్యం లోడింగ్ లో సమస్యలు వస్తున్నాయన్నారు. రుణమాఫీ కాని రైతులకు న్యాయం చేయాలన్నారు. తండాల్లో గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు తరుగులో ఇబ్బందులు వస్తున్నాయని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పి హెచ్ సి సబ్ సెంటర్లకు వ్యయాన్ని పెంచాలన్నారు. చేగుంటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు.ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు న్యాయం చేయాలని, ధాన్యం కొనుగోలులో సరైన పద్ధతులు పాటించాలని కోరారు. ఏడు పాయల మందిరం లో అవకతవకలు నివారణకు రెగ్యులర్ ఇఓను నియమించాలని మంత్రిని కోరారు. సమీక్ష సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలు మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్ర అంటేనే-త్యాగ ధనుల చరిత్ర

- రాష్ట్ర అటవీ దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ చరిత్ర అంటేనే త్యాగాల ధనుల చరిత్ర అని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధులన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు, నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి, ఎంఎల్ సి శేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి చేతులతో బంధుకులు పట్టించిన వీరనారి ఐలమ్మ

- మహనీయుల స్ఫూర్తితో రేవంత్ రెడ్డి పాలన
- చిట్కుల్లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు
- నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

వెట్టిచాకిరి చేతులతో బంధుక్‌లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్‌లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు.సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్, ఆంజనేయులు, నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ, చాకలి బాబు, నర్సింలు, యాదయ్య, కిషోర్, గోపాల్, రజక సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

మహిళా చైతన్యానికి ప్రతీక ఐలమ్మ

పటాన్ చెరులో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ-పటాన్ చెరు

గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు అఫ్జల్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కను రక్షించాలి

రాష్ట్ర అడవి దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు. పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారని తెలిపారు. మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అన్నారు. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు, నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మా రెడ్డి, ఎంఎల్ సి శేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చాటారన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

కనీస వేతనం అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు సంగారెడ్డి క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో ఆటో జాత సంగారెడ్డి మండలంలోని వివిధ పరిశ్రమల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ అమలు చేయకుండా అతి తక్కువ వేతనం చెల్లిస్తూ శ్రమ దోపిడికి యాజమాన్యాలు పాల్పడుతున్నాయన్నారు. అలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని ఈ నెల 28న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, ఆనంద్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



రామక్కపేటలో పోషణ అభియాన్‌పై అవగాహన

ఐసీడీఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, స్వరూప



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని, కిషోర బాలికలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, స్వరూప అన్నారు. పోషణ మాసం పురస్కరించుకొని సీడీపీఓ ఎల్లయ్య ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని రామక్కపేట సెక్టర్ ఆధ్వర్యంలో రామక్కపేట రెడ్డి సంక్షేమ భవనంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, పోషణ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు కిషోర బాలికలుకు పోషక ఆహార పదార్థాల ప్రదర్శన ద్వారా నిర్వహించి వాటి విలువలపై దుబ్బాక ఐసీడీఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, స్వరూపలు అవగాహన కల్పించారు. సరైన పోషణ, ఆరోగ్య తెలంగాణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారుతెలిపారు.రామక్కపేట సెక్టర్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ వాటి విలువల పైన అవగాహన కల్పిపిస్తున్నామన్నారు. అంతక ముందు గర్భిణులకు శ్రీమంతాలు చేసి చీరలు బొట్టు గాజులు బహుకరించి, అన్నప్రాసన,వెల్ బేబీ షో నిర్వహించిన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సత్యవతి, రేణుక,చైతన్య సెక్టార్ లెవెల్ అంగన్వాడి టీచర్లు,ఎంఎల్ హెచ్పి మహేశ్వరి, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

జహీరాబాద్ ఎంపీఓ లక్ష్మణ్ సస్పెండ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎంపీఓ లక్ష్మన్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో మహేందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఝరాసంగం మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహించినప్పుడు అక్కడ ఏర్పాటు చేసిన వెంచర్లలో వారికి అనుమతులు ఇస్తూ తమ పేర వారి వద్ద పలు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నందున కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ జరిపి నిజమని తేలడంతో ఎంపీఓ లక్ష్మణ్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితమే జహీరాబాద్ ఎంపీఓ గా లక్ష్మణ్ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా ఎంపీఓగా సీనియర్ సెకరెటరీ వీరేశంకు బాధ్యతలు ఇచ్చినట్లు తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

విద్యార్థులకు దంత పరీక్షలు



- 530 బ్రష్‌లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్

నవ తెలంగాణ-జోగిపేట

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. లయన్స్ సభ్యులు, దంత వైద్యుడు డాక్టర్ పాల్ నేతృత్వంలో దంత పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు దంతాల శుభ్రతతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 380 మందికి, ప్రాథమికోన్నత శాలలో 150 మందికి బ్రష్‌లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ కే. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోన్ చైర్మన్ టి.రామకృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రజిత లీల, సుజాత, లయన్స్ జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఎం. జగన్ మోహన్ రెడ్డి, ఎం. రాజు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టులను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-న్యాల్ కల్

నెలరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ భూపాల్ సూచించారు. గురువారం మండల పరిధిలో రేజింతల్ మామిడి వాగు , చాల్కి బీదర్ రోడ్డు పలు కల్వర్టును పొర్లుతున్న వాగులను రెవిన్యూ అధికారులు పరిశీలించారు. రాఘవపూర్-కుసునూరు గ్రామాల రోడ్డు అతి ప్రమాదంగా మారి, కల్వర్టు తెగిపోయిందని, ప్రజలు రైతులు ప్రయాణికులు ఈ మార్గాన వెళ్లకూడదని సూచించారు. ఈ రోడ్డు గుండా రాకపోకలు నిలిపివేసినట్లు తహశీల్దార్ భూపాల్ తెలిపారు. ఆర్ అండ్ బి డిఈకి తెగిన కల్వర్టు రోడ్డు వెంటనే మరమ్మతులు చేయాలని తహశీల్దార్ ఆదేశించారు. కల్వర్టులను పరిశీలించిన వారిలో ఎంపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి వాణి, స్థానికులు ఉన్నారు .

వైన్స్‌కు అనుమతులు ఇచ్చిన కార్యదర్శిపై విచారణకు ఆదేశం



నవతెలంగాణ-వట్ పల్లి

మండల కేంద్రానికి మంజూరైన శివ శివాని వైన్స్‌ను వట్పల్లి శివారులో ఏర్పాటు చేయడానికి బదులు గొర్రెకల్ శివారులో ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. టెండర్లలో వైన్స్ ఎక్కడ ఏర్పాటు చేస్తారో అన్ని డాక్యుమెంట్లను కూడా ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి సమర్పిస్తారు. అందుకు అనుగుణంగా వైన్స్ దక్కించుకున్న వ్యక్తులు ఎంపిక ప్రాంతానికి విరుద్ధంగా వైన్స్ ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో చేతులు తరపడంతో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు మౌనం పాటించారు. ఎట్టకేలకు గొర్రెకల్ శివారులో ఏర్పాటు చేసిన వైన్స్‌కు గొర్రెకల్ శివారుకు బదులుగా వట్‌పల్లి శివారులో ఏర్పాటు చేస్తున్నట్లు అప్పట్లో విధులు నిర్వహించిన కార్యదర్శి అందిన కాడికి దండుకొని తమది కాని దానికి అక్రమంగా అనుమతులిచ్చారు. వాస్తవానికి శివ శివాని వైన్స్ గొర్రెకల్ శివారులోనే ఏర్పాటు చేశారు. గొర్రెకల్ గ్రామ కార్యదర్శి అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, శివ శివాని వైన్స్ వట్పల్లి శివారులో ఏర్పాటు చేయాలి తప్ప గొర్రెకల్ శివారులో కాదని అటువంటి దానికి తాను అనుమతులు ఇవ్వలేనని తిరస్కరించాడు. దీంతో వైన్స్ దక్కించుకున్న యజమానులు పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా అక్రమ పద్ధతిలో రాజకీయ పలుకుబడి ఉపయోగించి గొర్రెకల్ శివారులో నిర్మించిన ఇంటికి వట్‌పల్లి కార్యదర్శితో అనుమతులు పొంది వైన్స్‌ను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకచోట ఏర్పాటు చేసింది మరోచోట అక్రమ అనుమతులు ఎట్ల తీసుకున్నారని అప్పట్లో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అవినీతిపై ఈ నెల తొమ్మిదవ తేదీ జిల్లా పంచాయతీ అధికారి విచారణకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు విచారణ చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. విచారణ జరుగుతుందా అవినీతిని కప్పిపుచ్చుకుంటారా అవకతవకలను వెలికి తీస్తారా అనేది చర్చనీయాంశంగా మారుతున్నది. అధికారులు ఏం తేల్చబోతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది.

మురికి నీళ్ల చెరువుగా మారిన బాబు మోహన్ కాలనీ

- బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామరవికిరణ్

నవతెలంగాణ-జహీరాబాద్



అధికారుల నిర్లక్ష్యంతో కాలనీలు మురికి నీళ్ల చెరువుగా మారుతున్నాయని మాజీ కౌన్సిలర్ నామరవికిరణ్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి బీదర్ వైపు వెళ్లే మార్గంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. ఈద్గా నుంచి ఓల్డ్ చెక్పోస్ట్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా మురికి కాలువను నిర్మించారు. కాసింపూర్ గ్రామానికి వెళ్లే కూడలి వద్ద బాబు మోహన్ కాలనీ, ఫ్రూట్ కాలనీ నుంచి వచ్చే మురికి నీటి, వర్షపు నీటి కాలువను ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన కాలువలో కలపకుండా మూసి వేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షపు నీరు , మురికి నీరు కాలనీలోని లోతట్టు ప్రాంతంలో, ఇండ్ల మధ్యలో నిండిపోయి మురికి నీటి చెరువుల మారింది. కాలనీకి ఆనుకుని ఉన్న పశువుల దవఖాన చుట్టూ పూర్తిగా వర్షపు నీరు చేరింది. పశువుల దవఖానాకి వెళ్లడానికి రాకుండా ఉంది. మురికి నీటిలో దోమలు, క్రిమి కీటకాలు చేరి భారీ దుర్గంధం వెదజల్లుతుంది. కాలనీలోని పలువురు చిన్నారులు జ్వరాల బారిన పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి తక్షణమే చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ నామ రవికిరణ్ డిమాండ్ చేశారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆచార్య పాఠశాలలో హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక ఆచార్య పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా 100 మంది విద్యార్థి నీ విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలను నిర్వహించి దంతాల పట్ల తీసుకో వాల్సిన జాగ్రత్తలను డాక్టర్ ప్రభు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధికారులు డాక్టర్ సోహెల్, మహేష్, శ్రీకాంత్ షట్కర్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, ఆచార్య పాఠశాల డైరెక్టర్ ఎం వెంకట్రాం రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ మోజస్ ఉపాధ్యాయులు బోధన సిబ్బంది పాల్గొన్నారు .

ఎస్ఐ 2గా ఎన్ రాములు బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌కు ఎస్ ఐ 2గా ఎన్ రాములు బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డిలో పని చేస్తున్న అయన్ని గత శాసనసభ ఎన్నికల సమయంలో వికారాబాద్ జిల్లా తాండూరుకు బదిలీపై వెళ్ళారు. అనంతరం ఐడిఏ బొల్లారం కు ఎస్ ఐ 2గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-సదాశివపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట సంగారెడ్డి జిల్లా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎం ఎన్ ఆర్ మెడికల్ కాలేజ్ డాక్టర్లతో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డెంటల్‌పై తీసుకోవాల్సిన శ్రద్ధ, పాటించవలసిన నియమాలను సూచించారు. టొబాకో వినియోగించవద్దని దీనివల్ల దంతాలు పోతాయన్నారు. విద్యార్థులు అడిగిన అనే ప్రశ్నలకు డాక్టర్లు సమాధానాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్న ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ పి మురళీకృష్ణ, యూనిట్ 2 ప్రోగ్రాం ఎం శకుంతల, విద్యార్థులు పాల్గొన్నారు.

27న నిధి ఆప్కే నిఖత్

ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్

నవతెలంగాణ-పటాన్ చెరు

భవిష్య నిధి సంస్థ ద్వారా సమస్యల పరిష్కారానికి ఇచ్చే ఫిర్యాదుల్లో భాగంగా ఈ నెల 27న నిధి ఆప్కే నిఖత్ 2.0 నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈనెల 27న ఉదయం 9:30 గంటల నుంచి 5:45 గంటల వరకు మూడు కేంద్రాలలో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని పాశం మైలారంలో పారిశ్రామిక వాడలో గల క్రోమో లేబొరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ట్రైచే డైకాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్, వోల్టా గ్రీన్ స్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మొరంగపల్లి గ్రామం, మోమీన్ పేట్ మండలం సదాశివపేటలో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్య నిధి గురించి సమస్యలు ఉన్న వారు పై మూడు కేంద్రాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

కూచిపూడి డ్యాన్స్ డే పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-అమీన్ పూర్

శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న వరల్డ్ కూచిపూడి డ్యాన్స్‌డే పురస్కరించుకొని భరత్ బుక్ అఫ్ రికార్డ్స్ కార్యక్రమం పోస్టర్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. బీరంగూడ మల్లికార్జున స్వామి దేవాలయం నందు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 108 మంది కళాకారులచే బృంద నాట్య ప్రదర్శన బ్రోచర్‌ను గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చేనెల 5వ తేదీ నుంచి అడ్మిషన్లు ప్రారంభించి, 27వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల వ్యవస్థాపకురాలు, నాట్య మయూరి భవాని రవికుమార్, శ్రీ లంబోదర కల్చర్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ నక్క, అంతర్జాతీయ

ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు










నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన కోసం విద్యార్థి యువజనలు పోరాటం చేయాలని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నల్లవల్లి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలకు, భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రజలకు విముక్తి కలిగించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటంతో చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర పోషించిన వీర వనిత చిట్యాల ఐలమ్మ , పుచ్చల పల్లి సుందరయ్య లాగానే తాను కూడా కులం పేరు తొలగించి చాకలి ఐలమ్మ నుంచి చిట్యాల ఐలమ్మగా మార్చుకున్న గొప్ప మహానుభావురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మహిపాల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, రాము, పాల్గొన్నారు..

నవతెలంగాణ-సంగారెడ్డి

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో భూస్వాములు, పెత్తందర్ల అరాచకాలపై పేదల భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాటం చేసిన వీరనారిగా ఐలమ్మ అనేక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆమె ఆశయం సాధనకోసం నేటి పాలకులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి పేరుతో, మైనింగ్ పేరుతో నిరుపేదల పంట భూములు బలవంతగా సేకరించడం తగదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు ను ప్రతి పాదించడాన్ని ఫోరమ్ స్వాగతిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సదాశివపేట

భూమి కోసం భుక్తి కోసం పోరాడి దొరలను తన మాటల తూటాలతో ఎదురించి మహిళల్లో పోరాట పటిమను నింపిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమందరం భూమి కోసం మరోసారి పోరాడాల్సిన అవసరం ఉందని సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద అన్నారు. గురువారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొరల కొమ్ముకాస్తూ పాలన సాగిస్తున్నాయని పేద ప్రజల బతుకులు మాత్రం బాగుపడడం లేదన్నారు. ప్రతి పేదవాడికి భూమి భుక్తి కల్పించాలని లక్ష్యంతో భూ పోరాటాలు చేసి దొరల భూములను పంచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాజోద్దీన్, శాంకరప్ప, ముస్తఫా, సాదిక్ అలీ, బుజ్జమ్మా బిపాషా, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని మంగంపేట, వావిలాల మాదారం తదితర గ్రామాల్లో ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఆయా గ్రామంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సంతోష్ మాదారం గణేష్ పలువురు యువకులు స్థానికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పుల్కల్

చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలను పుల్కల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆమె విగ్రహానికి పలు రకాల పూలతో అలంకరించి ముస్తాబు చేశారు దీంతో కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐలమ్మ చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయా పార్టీల మండల నాయకులు రజక సంఘం నాయకులు వివిధ గ్రామాల ప్రజలు యువకులు హాజరయ్యారు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ వెంకటేశ్వరా రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బిపు మచ్చేందర్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశత్వానికి ఎదురునిలిచి రజాకార్ల ఆగడాలకు అడ్డూ నిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి పేదల గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన తెలంగాణ వీరవనిత ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలనిన్నారు. రజక సంఘ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, సత్యపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మండల తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్ కల్

హద్నూర్ గ్రామంలో ముఖ్య కూడలి వద్ద చాకలి ఐలమ్మ జయంతిని సిద్ధి వినాయక రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ నాయకులు రాజ్ కుమార్, ప్రవీణ్ , శంభుని నర్సారెడ్డి, సంగారెడ్డి, మాణిక్ రెడ్డి, స్వామి దాస్, రజక సంఘం మండల అధ్యక్షులు మల్లికార్జున్, ఆశప్ప, మల్లన్న, అడివన్న, నరేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కాంగ్రెస్ యువనేత సాగర్ షేట్కార్‌లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక... తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,సంతోష్ పటేల్, శివకాంత్ పటేల్, గౌస్ చిస్తి,సాయి చరణ్,గుత్తి రమేష్,మాణిక్యం చారి,విట్టల్ రెడ్డి, వైజనాథ్, ఋషి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్‌లోని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, అకృత్యలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం అకృత్యలకు ఎందరో పోరాడి 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్ సంస్థానంకు విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యంపిపిలు, మాజీ యంపిటీసీలు, మాజీ సర్పంచ్లు, అదేవిధంగా యువజన నాయకులు, యస్ యస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ దిక్కార స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, జీవి శ్రీనివాస్, రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, శ్రవణ్ రెడ్డి, ప్రేమనందం, చింటూ, పరుశురాం, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో డంపింగ్ యార్డ్‌ను అడ్డుకోవాలి

- మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని నల్లవల్లి పంచాయితీ ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్‌ను మండల నాయకులు సమిష్టి కృషితో ప్రతిఘటించాలని మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ అన్నారు. గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మండలంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సమిష్టి కృషితో డంపింగ్ యార్డు ఏర్పాటును తిరస్కరించాలని సూచించారు. గత 2015 సంవత్సరం నుంచి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఉమ్మడి జిన్నారం మండలం తహశీల్దార్ నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్‌లో స్థల పరిశీలన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికను అందజేశారన్నారు. అట్టి నివేదికపై పలుమార్లు జెడ్పి సమావేశంలో తమ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకూడదని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి గతంలో తీసుకువెళ్లినట్లు తెలిపారు అయినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా సంబంధిత శాఖ అధికారులను పనులు ప్రారంభించడానికి ప్యారానగర్ పరిసర ప్రాంతాలకు పంపించినట్లు సమాచారం తెలవడంతో నల్లవల్లి ప్యారానగర్ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ దోమడుగు శంకర్‌తో పాటు గ్రామాల ప్రజలు వారిపై తిరుగుబాటు చేసి వెనక్కి పంపించామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్య రాజకీయాలకతీతంగా మండల ప్రజల సమస్యగా పరిగణించి ప్రతి ఒక్కరు సానుకూలంగా స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా ప్రతిఘటించాలని కోరారు.

ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన గోవింద్ రెడ్డి



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మండల నూతన విద్యాధి కారిగా గోవిందరెడ్డి గురువారం బాధ్యత లు చేపట్టారు. మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుల సమక్షంలో ఎంఈఓగా బాధ్యతలు తీసుకున్నారు, అనంతరం గోవింద్ రెడ్డికి ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువులతో సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు, ఇప్పటివరకు ఉమ్మడి మండలం అల్లాదుర్గం నుంచి ఇన్చార్జి మండల విద్యాధికారిగా ఆందోల్ మండలం డాకూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కృష్ణ వట్టిపల్లి మండల విద్యాధికారిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతము అందోల్ మండల విద్యాధి కారిగా కృష్ణ కొనసాగనున్నారు, రెండు మండ లాలలో విధులు నిర్వహించడంతో పర్యవేక్షణ లేక విద్యార్థులు తగ్గిపోయి కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి, ప్రస్తుత నూతన విద్యాధికారి గోవింద్ రెడ్డికి పాఠశాలలపై పర్యవేక్షించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి కృషి చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు, ఉపాధ్యాయుల సహకా రంతో పాఠశాలల అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలో చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ నెంబర్ 7లో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని ప్రజలందరూ పారిశుద్ధ్యన్ని పాటిస్తూ తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా తమ సిబ్బందికి అందించాలని శానిటరి ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్ అన్నారు గురువారం పట్టణంలోని ఏడవ వార్డులో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి పారిశుధ్య ప్రాముఖ్యత, ప్రాధాన్యత గురించి వివరించారు. తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా ఉంచి రోజువారీగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలన్నారు. మురుగునీటి కాలువల్లో వేయకూడదని ప్రజలను చైతన్యపరి చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్లు సంధ్యారాణి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

27న ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహా గర్జన

- జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ-జోగిపేట

ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జనను ఈ నెల 27వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ తెలిపారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జోగిపేటలోని కార్యాలయంలో ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచినా రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదన్నారు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జిలను 3 వేలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధ్యాపకుల కొరతతో తెలంగాణ విద్యారంగం నేడు సంక్షోభంలో పడిందన్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడినన్ని నిధులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ అండతోనే కార్పొరేట్ మాఫియా కోచింగ్ సెంటర్లు ,ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు ర్యాం కులు ఆశ చూపి లక్షల రూపాయలు దండుకుంటున్నార న్నారు. ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఫీజులు విపరీతంగా పెంచారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27న హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జోగిపేట్ మండల్ కార్యదర్శి హరిప్రభ, నాయకులు, శ్రీను, విష్ణువర్ధన్, కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



- వ్రిహ పాఠశాల చైర్మన్ జిటి విజయ్ కృష్ణ

నవతెలంగాణ-అమీన్ పూర్

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించడం ఎంతో సంతోషకరమని వ్రిహ పాఠశాల చైర్మన్ విజయ్ కృష్ణ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాల స్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన కుంగ్‌ఫ్యూ అండ్ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం జరిగిందన్నారు. టైగర్స్ కుంగ్‌ఫ్యూ వ్యవస్థా వ కులం గ్రాండ్ మాస్టర్ శివకోటి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్‌కు కరాటే ఎంతో అవసరమన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఇంత అరుదైన శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేసినటువంటి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ ప్రియ బాంధవి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- జిన్నారం

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కోర్టులో ఈ నెల 28న నిర్వహించ తలపెట్టిన మెగా జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఎస్సై నాగలక్ష్మి తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ నేపథ్యంలో రాజీ పడ దగిన కేసులలో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, యాక్సిడెంట్ కేసులు, కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు. మెగా జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై నాగలక్ష్మి కోరారు.

IN THE COURT OF THE XXIV ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT: HYDERABAD.
O.P.No. 674 of 2023

Between:
1.Smt.Razia Begum W/o Late Shaik Rafi @ Rafeeq, aged 36 years, occ: Household,
2.Afzal Begum D/o Late Shaik Rafi @ Rafeeq, aged 20 years, occ: Nil,
3.Shaik Asif S/o Late Shaik Rafi @ Rafeeq, aged 19 years, occ:Student,
4.Jaitun Bee W/o Shaik Ali, aged 56 years, occ: Nil, All R/o 19-5-4 4/35/A, Kishanbagh, Hyderabad.
...Petitioners.
and
To
1.D.Suresh Babu S/o D.Subba Rao, aged: Major, occ: Owner of Tata Ace, R/o H.No.10-6/1, Beeramguda village, Ramchandra puram Mandal, Sanga Reddy District
...Respondent No.1.

Please take notice that the above named petitioners filed the above case against you and another for award of compensation. The above case is posted **to 23.10.2024** for your appearance either in person or through your counsel **at 10.30A.M.** before the said court. Failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
N.Narotham Reddy,
Advocate,
Off: H.No.4-26/80/D/B, Sulemannagar, Chintalmet, Rajendernagar, Hyderabad.52.
Cell No.: 81436 34151.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM SPECIAL MOBILE JFCM AT: SANGAREDDY
O.S.No. 660 OF 2024
BETWEEN:
BodaSattaiah& others.
...Plaintiffs
AND
The Tahsildar, Patancheru Mandal & others.
...Defendants

NOTICE

To,
ALL CONCERNED.
...Defendant No. 3

Take notice that the plaintiffs filed the above suit OS No 660 of 2024 for Declaration To Declare The Plaintiffs Are Absolute Owners Of The Suit Schedule Properties Being Legal Heirs Of Deceased Boda Anthaiah S/o. Balaiah over the suit schedule property agriculture land Sy.No. 517/AA an extent of Ac. 0.06 Gts, situated at Bhanoor Village, Patancheru Mandal, Sangareddy District, and the above case stands posted on 18-10-2024 at 10:30AM for your appearance and objection if any either in person or through counsel before the Hon'ble Court, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //
R. VENKATESHAM,
G. PENTAIAH,
R. RAJASHEKAR GOUD,
ADVOCATES,
Office H.No. 5-47, Bhanoor Village, Patancheru Mandal, Sangareddy District - 502305.
Cell: 9948906063

నవతెలంగాణ 3
మెదక్
శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

తడి పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మెదక్ టౌన్



స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డులో స్థానిక కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు నాయకత్వంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులతో ఇంద్రపురి కాలనీలోని రోడ్లలో పిచ్చి మొక్కలను రోడ్డు పక్కనే ఉండే చెత్తాచెదారని తొలగించారు. వార్డులో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒకే రోజు ఒక వార్డులో చేయడం వల్ల వార్డును పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు లేకుండా మురికి లేకుండా మురికి కాలువలను శుభ్రం చేయడానికి ఒక వార్డుకు మూడు రోజులు కార్మికులతో ఇచ్చే విధానాన్ని చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విన్నవించారు. ఒక రోజు చేయడం వల్ల వార్డులో కొంత భాగం మాత్రమే చేయగలుగుతున్నాం, ప్రజలు కూడా చెత్తను బయట వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్‌కి ఇవ్వాలని అవగాహన సదస్సులో వార్డ్ మహిళా సోదరీమణులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నాగరాజు, శ్యామ్, మేనేజర్ భవాని, వెంకటేశం, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జీవో 25ను వెంటనే రద్దు పరచాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మాసాయిపేట మండల కేంద్రంలో మధ్యాహ్న సమయంలో అసంబద్ధమైన ప్రభుత్వ జీవోబీ 25ను వెంటనే రద్దు పరచాలని మధ్యాహ్న సమయంలో నిరసన తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాష, నవీన్, హరిరంజన్ శర్మ, నరేంద్ర రావు, అశోక్, ధర్మపురి, నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. ప్రమోషన్‌లో ఉన్న ఉపాధ్యాయులకు వెంటనే బదిలీ చేసి ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ

- ఐలమ్మ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్ టౌన్

భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. గురువారం మెదక్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్, జిల్లా రజక సంఘాల నాయకులుతో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నదన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె పోరాటాలు, చరిత్ర ప్రతి గడపకూ చేరాలన్నారు. మనమంతా ఆమె బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళన్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నాగరాజుగౌడ్, రజక సంఘం సభ్యులు సంబంధిత ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు మరో మూడు నెలలు పొడిగింపు

- డీపీఆర్ఓ రాంచందర్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి మరో మూడు నెలలు పెంచినట్లు మెదక్ డీపీఆర్ఓ, కే.రామచందర్ రాజు తెలిపారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 30న గడువు ముగియడంతో అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కాల పరిమితి పెంచారని తెలిపారు. ఐ అండ్ పి ఆర్ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

27న రాంపూర్‌లో నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిజాంపేట మాజీ ఎంపీటీసీ తమ్మల రమేష్ తెలిపారు. నిజాంపేట స్వామి వివేకానంద యువజన సంఘం సౌజన్యంతో ఆర్‌విఎం హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక రకాలైన (కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు ప్యాకో, లెన్స్ ఆపరేషన్లు, టెర్రిసం, శుక్లాల) కంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. రాంపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి ఉచిత మెగా భారీ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు బస్సు వచ్చి ఆర్‌విఎం హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తపస్ జిల్లా కార్యదర్శిగా సుమతి

నవతెలంగాణ-చేగుంట



మండలం రెడ్డిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకట సుమతి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకట సుమతి మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘము రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు, విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామన్నారు.

ఉపాధ్యాయులు సమయసారిని పాటించాలి

- ఎంఈఓ పర్వతి సత్యనారాయణ

నవతెలంగాణ-తూప్రాన్



ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ పర్వతి సత్యనారాయణ సూచించారు. ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయసాన్ని తప్పకుండా పాటించాలని, పాఠశాల నుంచి ఏ ఇతర కారణాలతో బయటకు పాఠశాల వదిలిపెట్టి బయటకు రావద్దని, ఏదైనా విద్యా వ్యవస్థకు సంబంధించి పని ఉంటే సీఆర్పీల ద్వారా పని చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు పని చేయాలన్నారు.

డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. రసాయన శాస్త్రం లేదా మైక్రో బయాలజీలో పీజీ/డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులకు, ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఔషధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రెజ్యూమ్, పాస్ పోర్ట్ ఫోటో, ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్ కాపీలను తీసుకుని, ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్‌లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారం కొరకు జాబ్ మేలా కోఆర్డినేటర్ డా.తిరుమల రెడ్డిని, 738292 9698 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది

- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి


నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



పదోన్నతితో మరింత బాధ్యత పెరిగిందని, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఆర్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన జె.వెంకట్ రాములు, జె.లక్ష్మీ నారాయణ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతి పొందిన జిల్లా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ వారిని అభినందిస్తూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్‌లో మరిన్ని పదోన్నతులు పొందుతూ పోలీస్ శాఖకు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు. ఎస్.పి అడ్మిన్ ఎస్. మహేందర్, సాయుధ దళల డిఎస్పీ రంగ నాయక్, ఆర్.ఐ.శైలేందర్, ఎఆర్ ఎస్.ఐ భవానీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గోడపత్రిక ఆవిష్కరణ

- మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్




నవతెలంగాణ-వెల్దుర్తి

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గోడపత్రికను గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉపాధ్యాయ బృందంతో కలిసి మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఇఓ రాధా కిషన్ మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉన్నవారు అనువార్య కారణాల వల్ల విద్యను మధ్యలో ఆపివేసిన వారు ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ తీసుకోవచ్చని అన్నారు. పదో తరగతి మొదలుకొని డిగ్రీ వరకు అడ్మిషన్ తీసుకొని పరీక్ష రాసే వెసులుబాటు ఓపెన్ స్కూల్లో అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. రెగ్యులర్ తరగతులతోపాటు సమాన అర్హత ఉంటుందన్నారు. మీ మండలంలోని మీ పరిధిలో ఉన్న పాఠశాలల్లో ఉన్న ఓపెన్ స్కూల్ అడ్మిషన్ పొంది పరీక్షలు రాసి పాసై ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ- నార్సింగి



గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై గల వల్లభాపూర్‌లో జరిగింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహియుద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి గత కొద్ది రోజులుగా వల్లభాపూర్, జాతీయ రహదారి పరిసర ప్రాంతంలో పిచ్చాపాటిగా తిరుగుతూ ఎవరైనా అన్నం పెడితే తింటూ తిరుగుతూ ఉండేవాడు. గురువారం సాయంత్రం ఆ వ్యక్తి చనిపోయాడని స్థానికులు పోలీసులకు తెలుపగా సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తరలించామని తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

- 28న జాతీయ లోక్ అదాలత్
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 జిల్లా కోర్ట్‌లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని జాతీయ లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారన్నారని రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్ట్ కానిస్టే బుళ్ల సిబ్బంది, కృషి చేయాలని తెలిపారు. న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. ఈ రాజీ కేసులు మెదక్ పట్టణంలోని 8వ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జ్ కోర్ట్ ఆవరణలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని రాజీ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని అన్నారు.

మహిళా సంఘాలకు బ్యాంకర్లు లోన్లు ఇవ్వడంలో జిల్లా వెనుకపాటు

- జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి

నవతెలంగాణ-మనోహరాబాద్



మహిళా సంఘాలకు బ్యాంకర్లు లోన్లు ఇవ్వడంలో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా చాలా వెనుకబడి ఉందని నిరుపేదలకు లోన్లు బాగా అవసరం పడతాయని వారు ఆర్థికంగా బలపడడానికి రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని మెదక్ జిల్లా అడిషనల్ డీఆర్డిఓ సరస్వతి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో వివో ఎలా లేదా సీఏల సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అడిషనల్ డీఆర్డిఓ సరస్వతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కార్యక్రమాల్లోకెల్లా బ్యాంకు లోన్లు ఇవ్వడంలో మెదక్ జిల్లా వెనుకబడి ఉన్నదన్నారు. పేద నిరుపేదలకు లోన్లు బాగా అవసరపడతాయని పండుగలు ఉన్నాయని మహిళలను ఆర్థికంగా దీర్ఘకాలంగా ఆదాయం పెంపొందించేలా మోటివేషన్ చేయాలని సూచించారు. శ్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించాలని రుణాలు ఇవ్వటమే కాకుండా ఎంపీఏ సంఘాలు మొండి బకాయలు లేకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంఘంలో ప్రతి మహిళా అభివృద్ధి చెందాలని రుణాలతో పాటు ప్రతి నెల నెల పుస్తక నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పెంటా గౌడ్‌తో పాటు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

ఎంఈఓను సన్మానించిన ఎస్టీయూ మండల శాఖ

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండలానికి నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన విట్టల్‌కు ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నరేష్, మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందరికీ సమన్వయపరిచి ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతకు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. విద్యావ్యవస్థ పటిష్ఠం చేయడానికి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ విట్టల్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నరేష్, చిలిపిచేడ్ మండల అధ్యక్షుడు వెంకట కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు సాక్స్ పంపిణీ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శ్రీకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బూట్లు, సాక్సుల పంపిణీ చేశారు. మండలంలోని దరిపల్లి పాఠశాలలో చదువుకుంటున్న, దరిపల్లి, అచ్చంపేట గ్రామాలకు చెందిన విద్యార్థి, విద్యార్థునులు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంటున్న వారికి 280 బూట్ల జతలతో పాటు ఒక్కొక్కరికి రెండు జతల సాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలలోని విద్యార్థులకు కావలసిన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి విద్యా ప్రయాణం సాఫీగా సాగేందుకు ఈ ఉచిత పంపిణీ చేపట్టామని ఆయన అన్నారు. బూట్ల వితరణ అనేది కేవలం వారికి కావాల్సిన అవసరాలు తీర్చడమే కాదు. పిల్లలు మరింత ఆత్మవిశ్వాసంతో తమ కలలు నెరవేర్చుకునేలా వారికి స్ఫూర్తినిస్తుందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి అనురాధ రామకృష్ణ గౌడ్‌కు రూ.54 వేల చెక్కును మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అందజేశారు. చెక్కులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడి శాస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము అండగా నిలుస్తుందన్నారు. సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పేదలకు వరంగా మారాయన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షులు దాత్రిక మారుతి, మండల ఎంఎస్ఎస్ఓ ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నసిరుద్దీన్, సూరా రాములు, కంది రాజారాం తదితరులు పాల్గొన్నారు.

హిందీ పండితుని నియమించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌హై స్కూల్లో హిందీ పండితుడు లేక విద్యార్థులకు హిందీ బోధించేవారు లేకపోవడంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఆగమయ్యే ప్రమాదం ఉందని విషయాన్ని తెలుసుకున్న నిజాంపేట మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తన సొంత డబ్బులతో ప్రైవేటుగా హిందీ పండితుడిని ఏర్పాటు చేశారు. దాదాపు రెండు నెలల నుంచి విద్యార్థులకు హిందీ ఎలా బోధిస్తున్నారని తెలుసుకోవడం కోసం గురువారం పంజా విజయ్ కుమార్ జిల్లా పరిషత్ హైస్కూల్లో సందర్శించారు. విద్యార్థులను అడిగితెలుసుకున్న అతను సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిందీ పండితుడు వై కొండల్ గౌడ్, సిఆర్‌పి రాజు, చలిమేటి నరేందర్, మాసుల నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నంద గోకుల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన కొమ్మిడి సుశీల బాపిరెడ్డికి రూ.45 వేలు చెక్కు, కన్నాపురం దేవరాజ్ తండ్రి సిద్ధరామ గౌడ్‌కి రూ.20 వేలు చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే స్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజు చెక్కులను అందజేశారు. బాధితులు మాట్లాడుతూ తమకు చెక్కులు వచ్చే విధంగా కృషిచేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో శాస్త్ర చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల ద్వారా ఉపశమనం కలుగు తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరంలా మారాయన్నారు. నందగోకుల్ గ్రామానికి చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి భూపతి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

వెల్కమ్ పార్టీలో దుమ్మురేపిన విద్యార్థులు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ క్యాంపస్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్లో జాయిన్ అయిన విద్యార్థులకు సెకండ్ ఇయర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కలిసి సంయుక్తంగా వెల్కమ్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ గణపతి మాట్లాడుతూ విద్యతోపాటు వివిధ రంగాలలో కృషి చేస్తేనే భవిష్యత్తులో విజేతలు అవుతారని నూతన విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ముఖ్యంగా వెల్కమ్ సాంగ్ పై చేసిన నృత్యం దుమ్మురేపింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాజా గౌడ్, వెంకటేశ్వర్లు, సురేందర్, రవీందర్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- ఎల్లయ్యగారి రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్

శీలంపల్లి గ్రామస్తులకు సేవ చేయడంలో అతనికి ఎవరు సాటి రారు. అతనికి అతనే పోటీ గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్నా ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ పలు సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు ఎల్లయ్యగారి రాజేందర్ రెడ్డి. చిలిపిచేడ్ మండలంలోని శీలంపల్లి గ్రామంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ముందుకు సాగుతున్న రాజేందర్ రెడ్డి, గురువారం గ్రామ పంచాయతీలో వైకుంఠరథం కొనుగోలు చేసేందుకు రూ.1.65 లక్షల చెక్కు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముకుందరెడ్డి, భగవంతు రెడ్డి, నవీన్ రెడ్డి, సాయిరెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాధవ రెడ్డి, గోపాల్ రెడ్డి, నవాజ్, శేఖర్, ప్రభు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవ

నవతెలంగాణ జహీరాబాద్



స్థానిక హస్పిటల్ నందు అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం సెప్టెంబర్ 25 అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా హయత్ హాస్పిటల్ చైర్మన్ ముహమ్మద్ షఫీయుద్దీన్ , డాక్టర్ ముహమ్మద్ అలీయుద్దీన్‌లు ఫార్మసిస్టులకు పూలమాల శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సయ్యద్ ఖవాజా, సయ్యద్ నవాజ్, రిజ్వాన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బెనజీర్ ఖనుమ్ గైనకాలజిస్ట్ కూడా ఫార్మాసిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE - AT: MEDAK

I.P. NO. 1 OF 2021

BETWEEN:
Pulamolla Mallesh ...Petitioner/Petitioner
AND
Kancharla Chintu and (18) Others... ... Respondents/Respondents

//BY ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE - AT: MEDAK//

To
1) Masagoni Laxman S/o. Kistaiah, aged about 32 years, Occ: Business, R/o. Jogipet Village and Mandal, Sangareddy District. ...Respondent No.2
2) Saheb S/o. Not-known, aged about 46 years, Occ: Agriculture, R/o. Gajwel Village & Mandal, Siddipet District. ...Respondent No. 10
3) Smt. Lingamma W/o. Not-Known aged about 50 years, Occ: Govt.Employee, R/o. Narsapur Village & Mandal, Medak District. ...Respondent No. 14
4) K.Ashok S/o. Beerappa, aged about 43 years, Occ: Business, R/o. Machavaram Village, Medak Mandal & District. ...Respondent No.17
5) Smt. Ramavva W/o. Anjaiah, aged about 36 years, Occ: Agriculture, R/o. Perur Village of Medak Mandal and District. ...Respondent No.19

NOTICE

I am giving notices on behalf of my client i.e., Pulamolla Mallesh S/o. P.Mallaiah, aged about 52 years, Occ: Business, R/o. H.No. 1-10-71/1/15/a, Sai nagar Colony, Medak Town and District, he filed I.P. for Insolvency Petition to declare the petition as insolvency person against respondents No.1 to 19.

It is submitted that summons were not served the above persons i.e., Defendants No.2, 10, 14, 17 & 19, the Hon'ble Court Ordered to give paper publication, as per the orders of Hon'ble Court, I am giving paper publication.

Giving notices through Paper Publication the above persons appear personally or through your counsel before this Hon'ble Court on 03-10-2024 at 10:30 AM.

Hence, this Notice.


Date: 26-09-2024
Place: Medak

A.RAVINDER
Advocate
Off: # 1-4-39, Near Bharat Gas Fathenager, Medak - 502110
Ph: 9440006713, 6305545066

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు







నవతెలంగాణ-చేగుంట

పట్టణ కేంద్రం స్టేషన్ రోడ్‌లో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా మండల మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, గురువారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పు కనిక అని, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, యువ నాయకులు డిష్ రాజు, మహేష్, రవి, మహేష్, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మండల నాయకులు రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన సాయుధ పోరాట నిప్పు కనిక దొరల పాలిట సింహం స్వప్నం బహుజన ఆత్మ గౌరవానికి మహిళ చైతన్యానికి ప్రతీక భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకరి విముక్తి కోసం పోరాడినట్టు వారు పేర్కొన్నారు. రజకుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లత, వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ చిట్కుల వెంకట్ రెడ్డి, రజక సంఘం గ్రామ అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి మల్లేష్, కమిటీ మెంబర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి

చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మాసాయిపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం మండల అధ్యక్షుడు పాపని సత్తయ్య చిట్యాల సత్తయ్య స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డితో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళపర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం గ్రామ అధ్యక్షుడు పూలమాల వేశారు. ఈ సందర్భంగా పాపని సత్తయ్య మాట్లాడారు. చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన వీరనారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపని రవి, రమేష్, నాగేష్, దొంతి స్వామి, పాపని పోచయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సిద్దిపేట
శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలోని పౌష్టికాహారం తినాలి



- ఏసీడీపీఓ ఛాయాదేవి

నవతెలంగాణ-సిద్దిపేట

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తినాలని ఏసీడీపీఓ ఛాయాదేవి బాలింతలకు, గర్భిణీలకు సూచించారు. గురువారం పట్టణంలోని ఇంద్రానగర్ ఐసీడీఎస్ సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిక మాసోత్సవాలలో భాగంగా అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రతి నెల పిల్లలను బరువులు తీయాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ఇప్పించాలన్నారు. ఆకుకూరలు తినడం వల్ల అవసరమైన క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం లభిస్తుందన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు తాగించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే పౌష్టిక మాసోత్సవాలలో గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పాల్గొని తగిన సూచనలు, సలహాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆలకుంట కవిత, సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్ర సాధన

నవతెలంగాణ-దుబ్బాక



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే సాధ్యమైందని ఆమె పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శనీయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గురువారం దుబాక పురపాలిక కేంద్రంలో చిట్యాల ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేశారు. తెలంగాణ మట్టిలోనే పోరాట తత్వం ఉందనేదానికి ఐలమ్మ జీవితమే ఆదర్శమన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, దుబ్బాక రజక సంఘం అధ్యక్షుడు కారంకంటి అంజయ్య, కొన్నేటి సుధాకర్, కంచర్ల శివకుమార్, పులిగారి ఎల్లం, పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధుల జాడా ఎక్కడ...?



- గజ్వేల్ అభివృద్ధి పనులు పూర్తి చేయండి
- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నిధుల జాడా లేదని, వెంటనే నిధులు కేటాయించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్సీ చాంబర్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిధులు అభివృద్ధి పనులకు కేటాయించడం లేదని ఆయన అన్నారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వంలో చేపట్టిన రూ.కోట్ల నిధులను ప్రభుత్వం రద్దు చేసిందని వాటన్నిటిని తిరిగి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన అన్నారు. వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. రైల్వే స్టేషన్ వరకు రోడ్డు నిర్మించాలని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని చెప్పారు. సీఎం సహా నిధి చెక్కులకు మెరుగైన సాయం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గజ్వేల్ ఎడ్యుకేషన్ బాలికల హాస్టల్ లో సీట్లు పెంచాలని ఆయన కోరారు. గజ్వేల్ చిల్డ్రన్ ఆసుపత్రి వైద్య సేవలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో నూతన గృహ నిర్మాణం చేపడుతున్నవారు తప్పనిసరిగా పురపాలక సంఘంలో ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకోవాలని, తీసుకున్న అనుమతులలో నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 5 వార్డులో తప్పుడు ధృవపత్రాలను సమర్పించి, అనుమతులు పొంది నూతన గృహ నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు, పత్రాలను పరిశీలించగా తప్పుడు పత్రాల ద్వారా అనుమతులు పొందారని నిర్ధారణకు రాగ, లీగల్ సలహా ద్వారా పోలీసుల సమక్షంలో అట్టి ఇంటి గదిని, ప్రహరీగోడను టీపీఓ దేవరాజు సిబ్బందితో కలిసి కూల్చివేశారని తెలిపారు. 32 వార్డు ఎర్ర చెరువు వద్ద బఫర్ జోన్ లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణంలో ఉన్న ఇంటిని సైతం కూల్చి వేయటం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఎవరు కూడా అతిక్రమించడానికి లేదని, ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపట్టిన, నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు దేవరాజు, నస్రీన్ భాను, శ్రవంతి, ఇరిగేషన్, తహసిల్దార్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మద్దూరు



స్వచ్ఛత హి సేవాలో భాగంగా మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీవో రామ్ మోహన్, డాక్టర్ రజిత, ఆధ్వర్యంలో మద్దూరు, నర్సయపల్లి గాగిల్లా పూర్, ధర్మారం గ్రామ పంచాయతీల సిబ్బందికి గురువారం ఆరోగ్య పరీక్షలు చేశారు. అదేవిధంగా మండలంలోని రేబర్తి గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, భాస్కర్, అశోక్, రజియా తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీశ్ ల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభం చేయనున్నట్లు పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, నంగునూరు మండల కన్వీనర్ సంగు పురేందర్, నంగునూరు గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ సిద్ధు తెలిపారు. నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటలకు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నంగునూరు గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పద్మశాలి సంఘ కుటుంబ సభ్యులు, జిల్లా, మండల, గ్రామ పద్మశాలి సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మానవహారం, బిక్షాటన



నవతెలంగాణ-చేర్యాల

పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల కొత్త బస్టాండ్ నుంచి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ బిక్షాటన చేపట్టారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పై చదువులు అభ్యసించకుండా చదువుకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్ లో ఉన్న రూ. 8200 కోట్లు విడుదల చేయాలని కోరారు. స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా జాప్యం చేస్తే జిల్లా కలెక్టరేట్ ల ఎదుట దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుర్మ రాకేష్ రెడ్డి, కిరణ్, మధు, విక్రమ్, సంజు, అఖిల్, నరేష్, రమ్య, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలు విడ్డూరం

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు విడ్డూరమని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 10 నెలలుగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గజ్వేల్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రతిపక్షాలు ఓర్వలేకపో తున్నా యని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ం సాధించేందుకు ఇప్పటి నుండే నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు సిద్ధమవుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని త్వరలోనే మంత్రు ల పర్యటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అనూఫ్, సురేష్ పాల్గొన్నారు.

కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- 28న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-మర్కుక్

కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26వేలు ఇచ్చి, పర్మినెంట్ చేయాలని 28న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం మర్కుక్ మండల కేంద్రంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు పరిశ్రమ యజమాన్యాలకు అనుకూలంగా రూపొందించారని విమర్శించారు. 12 గంటల పని విధానం, కార్మిక సంక్షేమ చర్యలు యజమానులకు అనుకూలంగా మార్పు చేసిందని కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ, పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలనే యూనిఫామ్, షూలు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ భద్రతా సౌకర్యాలు, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం వేతనాల పెంపుదల కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో గ్రామపంచాయతీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పరిశ్రమల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రంగారెడ్డి, బాల లక్ష్మి, మల్లేశం, వెంకటేష్, బాబు, దినేష్ ,నాగయ్య ,బాలయ్య, కుమార్, రాములు, శంకర్, భూమయ్య, అనిల్ తదితరులున్నారు.

భూ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు పోరాడిన వీర వనిత

నవతెలంగాణ-తొగుట

భూ పోరాటం మొదలుకొని సాయుధ పోరాటం వరకు గడీల దొరలను ఎదిరించి పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని రజక సంఘం సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అని కొనియాడా రు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె పోరాటాలు, చరిత్రలో ప్రతి గడపకూ చేరాలన్నారు. మనమంతా ఆమె బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళులన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి ఎదిరించిన విరవనిత చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ తెగువ నేటి తరానికి స్ఫూర్తి నిస్తుందన్నారు. మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు..నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పేదల పక్షాన నిలిచిన వీర వనిత ఐలమ్మ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ నాయకులు పంది రాజు, వోలపు నారాయణలు.. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్య శాలి, వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు జూపల్లి బాలయ్య, రుద్రారం లచ్చయ్య జూపల్లి నారాయణ, నర్సింలు, జహంగీర్, సతీష్, బాల్ రాజు, రజక మహిళలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ముదిరాజుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్

- మహాసభ రాష్ట్ర వైస్ చైర్మెన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్

ముదిరాజుల సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆరోపించారు. గురువారం గజ్వేల్ లో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్నప్పటికీ చెరువులు, కుంటల్లో చేప పిల్లల విత్తనాలు వేయకపోవడంతో ముదిరాజులు, గంగపుత్రుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం టెండర్ల పేరిట నిర్లక్ష్యం చేయడంతో నేటి వరకు చేప పిల్లల పంపిణీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని చెరువులు కుంటల్లో సంవృద్ధిగా నీరు చేరిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, కాలం మరింత దాటితే చేపల పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపి ముదిరాజులు, గంగపుత్రులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. చేప విత్తనం కనీసం మూడు ఇంచులకు తగ్గకుండా ఉండాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరి మత్స్యకారులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు నర్సింలు, భాస్కర్, మనోహర్, రమేష్, చంద్రం, సత్యనారాయణ, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభం

నవతెలంగాణ-ములుగు: సిద్దిపేట జిల్లా ములుగు మండల స్థాయి ఫెడరేషన్ గేమ్స్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తునికి బొల్లారం నందు శుక్ర, శనివారం నిర్వహించబడును. ఈ గేమ్స్ లో మండలంలోని 14 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారు. ఈ టోర్నమెంట్లో కోకో, కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించబడును. 27న బాలురకు పైన తెలిపిన పోటీలలో జూనియర్స్, సీనియర్స్ విభాగానికి వేరువేరుగా నిర్వహించబడును. ఈ నెల 28న శనివారం పైన తెలిపిన పోటీలలో బాలికలకు నిర్వహించబడును. తదానంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడును. ఈ టోర్నమెంట్ శుక్రవారం ఎమ్మెల్సీ కూర రఘోతం రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని ములుగు మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి తెలిపారు.



మహిళా సాయుధులు తయారికి ఐలమ్మ ఒక స్ఫూర్తి

- ఐలమ్మ తిరుగుబాటు సాయుధ పోరాటానికి నాంది
- సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

నాడు భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, జరిగిన సాయుధ పోరాటంలో దొరలను ఎదురించి ఐలమ్మ తిరుగుబాటు చేయడం చాలా మంది మహిళలు సాయుధులు కావడానికి స్ఫూర్తినిచ్చిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి తెలిపారు. చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ ఐలమ్మ పై కక్ష పెంచుకున్న విస్నూరు రామచంద్రారెడ్డి దొర ఐలమ్మ పండించిన పంటలను దోచుక రమ్మని తన అనుచరులను పంపించడంతో అప్పటికే విషయం తెలుసుకున్న ఐలమ్మ కమ్యూనిస్టు కార్యకర్తలు ధాన్యానికి రక్షణగా నిలబడి, దొరల గుండాలు కళ్ళం దగ్గరికి రావడంతో ఐలమ్మ రోకలి బండ చేతబట్టి వారిపై దాడికి పాల్పడి వీరోచితంగా పోరాడిందని తెలిపారు. మరోపక్క కమ్యూనిస్టు కార్యకర్తల దాటికి గుండాలు తట్టుకోలేక ధాన్యాన్ని వదిలిపెట్టి పారిపోయారని తెలిపారు. ఆ తెగువతో మహిళల్లో మరింత స్ఫూర్తిని రగిలించిందని సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని మనోహర్, బొప్ప నాగయ్య, నీల బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఇట్టమైన కనక చంద్రం, రాజక సంఘం నాయకులు నాయన మల్లేశం, నాయిని కిష్టయ్య, నాయిని సత్తయ్య ,నాయిని ప్రభాకర్ ,నాయిని రాకేష్ తుమ్మలపల్లి శ్రీనాథ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశస్త్తిలో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలి

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రశస్త యాప్లో విద్యార్థులలో శారీరక, మానసిక వికలాంగులతో పాటు, గుర్తుపట్టలేని వైకల్యాలు, అనారోగ్య సమస్యలు ఎన్నో ఉంటాయని వాటిని నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాస్థాయిలోప్రశస్త యాప్ పై అవగాహన కై ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ స్థాయిలో 24 నుంచి మండల రిసోర్సు పర్సన్స్ అవగాహన కల్పిస్తున్నారు. గురువారం ఉపాధ్యాయులకు సెక్టోరియల్ అధికారి రంగనాథ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ, అన్ని యాజమాన్యాలు, ప్రయివేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో శారీరక, మానసిక వికలాంగులతో పాటు గుర్తుపట్టలేని వైకల్యాలు , అనారోగ్య సమస్యలు ఎన్నో ఉంటాయని, ఎన్.సి.ఇ.ఆర్.టి ప్రత్యేకంగా ప్రశస్త అనే యాప్ని రూపొందించి, అందులో పార్ట్ 1 క్రింద 63 ప్రశ్నలను పొందు పరిచిందని, ఇట్టి ఆప్ ని ప్రధానోపాధ్యాయులతో సహా ఉపాధ్యాయులు అందరూ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని, రిజిస్టర్ అయి పాఠశాల ఉపాధ్యాయులే ప్రతి విద్యార్థి వివరాలను 63 ప్రశ్నలను ఆప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించి, కాంప్లెక్స్ స్థాయిలో పాఠశాలల్లో అమలు జరుగుటకు అవగాహన కల్పించామని తెలిపారు. నమోదు కార్యక్రమం అక్టోబర్ 26లోపు పూర్తి కావాలని, తర్వాత పార్ట్ 2కు సంబంధించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్సు పర్సన్స్ చూస్తారని జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీవోతో పాఠశాలల మనుగడ నిర్వీర్యం

- ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓను ఉపసంహరించుకోవాలి
- సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు బాలకిషన్



నవతెలంగాణ-నంగునూరు

ప్రాథమిక పాఠశాలల మనుగడను నిర్వీర్యం చేసేలా ఉన్న జీవో నెంబర్ 25 ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంగునూరు మండలం ముంద్రాయి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం వలన పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని పేర్కొన్నారు. బదిలీలు పూర్తైన రెండు నెలల తర్వాత ఇప్పుడు సర్దుబాటు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల సంఖ్యను తగ్గించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్జీటీయూ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయునితో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. కోశాధికారి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 25 ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడానికి ఉపాధ్యా యులు, తల్లిదండ్రులందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. జీవో 25 ఉపసంహరించుకోని పక్షంలో ఎస్జీటీయూ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జరిగే పోరాటా లకు ఉపాధ్యాయు లందరూ సిద్ధంగా ఉండాలని ఎస్జీటీయూ నంగునూరు మండల శాఖ గౌరవాధ్యక్షుడు రాజిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో ఎస్జీటీయూ నంగునూరు మండల శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చంద్రం, యాదవరెడ్డి, కల్లాటి శ్రీనివాస్, చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్కుక్ ఐకేపీ ఎంపీఎంగా ప్రసాద్



నవతెలంగాణ-మర్కుక్:

మర్కుక్ మండల ఐకేపీ ఏపీఎంగా ప్రసాద్ గురువారం భాద్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఆఫీసులో ఫైనాన్స్ ఎపీఎంగా పనిచేసిన ఆయన బదిలీ పై మర్కుక్ వచ్చారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘాలతో మమ్మేకమై తమ వంతు కృషి చేస్తామన్నారు. ఐకేపీ సిబ్బంది పూల గూచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ - సిద్దిపేట

లయన్స్ క్లబ్ ఉచిత దంత వైద్య శిబిర వారోత్సవాల్లో భాగంగా దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ అరవింద్ నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో దంతాలను పరీక్షించి, అవసరమైన మందులను పంపిణీ ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెల్త్ అండ్ హై జీన్ డాక్టర్ శ్వేత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సువర్ణాదేవి, లైన్స్ క్లబ్ బాధ్యులు గంప రమేష్ లయన్, జోజీ లయన్ పాల్గొన్నారు.

లద్నూర్లో పోషణ మాసోత్సవం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ గ్రామంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ రమాదేవి, హాజరై మాట్లాడుతూ పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా బాలింతలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె కోరారు. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు తాగించాలని ఆమె కోరారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారాలను ఎక్కువ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత, డాక్టర్ స్టువర్ట్ సన్, పంచాయతీ కార్యదర్శిలు గద్ద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయునికి శిక్షణ

- టెక్ మహేంద్ర ఫౌండేషన్ సహాయక ట్రస్ట్, సమగ్ర శిక్షణ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



టెక్ మహేంద్ర ఫౌండేషన్ సహాయక ట్రస్ట్, సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో మండలానికి ఒక ఉపాధ్యాయునికి 5 రోజుల శిక్షణ నిర్వహిస్తున్నట్లు కొడకండ్ల స్కూల్ హెచ్ఎం మధునాల శ్రీనివాస్ అన్నారు. గురువారం సిద్దిపేట బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 27 వరకు బాలుర ఉన్నత పాఠశాల సిద్దిపేటలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శాస్త్రీయ ప్రయోగ శిక్షణ ద్వారా ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలబడుతుందన్నారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి ఇలాంటి ప్రయోగాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ శిక్షణలో హ్యూమన్ స్కెలిటన్ సిస్టం, లంగ్స్ వర్కింగ్ మోడల్, న్యూట్రిషన్ ప్లేట్ పగలు రాత్రి, సూర్యుడు గ్రహాలు.. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా అన్ని వర్క్ మోడల్స్ ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎంఈఓ కృష్ణ కి, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బేతి భాస్కర్, టెక్ మహేంద్ర స్రవంతి, సుమన్ రిసోర్స్ పర్సన్స్ రేవతి, అమీర్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి భూమిని కాపాడండి




- కమిషనర్కు కాంగ్రెస్ నేత విజ్ఞప్తి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నాలా భూమిని కబ్జా నుంచి కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహులు పేర్కొన్నారు. గురువా రం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు వినతిపత్రం అందించారు. మున్సిపల్ పరిధిలోని 6వ, 7వ వార్డుల మధ్యన ఉన్న ఈ భూమి కబ్జాకు గురైనట్లు వారు తెలిపారు. ఈ స్థలంలో షెడ్డు వేసి మహేంద్ర షో రూమ్ కు అద్దెకిచ్చినట్లు వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. 2021 నుంచి కోర్టు కేసులో ఉందని అయినా కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి అద్దెకించినట్లు వారు చెప్పారు. వెంటనే ఈ భూమిని కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

రవీంద్రభారతికి తరలిన రజక సంఘం నాయకులు


నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ ప్రభుత్వం , బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్రభారతిలో చిట్యాల ఐలమ్మ 129 జయంతి వేడుకలకు మర్కుక్ రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు అధ్వర్యంలో రజక సంఘం నాయకులు గురువారం భారిగా తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ మనుమరాలు బీసీ కమీషన్ సభ్యులురాలు శ్వేతను మర్యాద పూర్వకంగా కలసి పూల గూచ్ఛాన్ని అందజేసి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ రజక సంఘం మండలాద్యక్షులు రాచమల్ల ఎల్లేష్, మల్లేశం, బాబు, సంపత్, చింటు, బి. వంశీ, గణేష్, సాయి, తదితరులున్నారు

పరిహారం అందే వరకు ఆందోళన కొనసాగిస్తాం

నవతెలంగాణ-వర్గల్



మండల కేంద్రంలో టీజీఐఐసీలో భూములు కోల్పోయి న రైతులకు పూర్తి_స్థాయి దక్కాల్సిన పరిహారాన్ని వెంటనే అందించాలని, పరిహారంతో పాటు స్థలాలు ఇచ్చేంతవరకు ఆందోళన చేపడుతూనే ఉంటామని, కంపెనీల నిర్మాణా లను అడ్డుకుంటామని నిర్వాసితులు అన్నారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు తక్కువ పరిహారాన్ని ఇచ్చి భూములను బలవంతంగా లాక్కొని అధిక ధరలకు కంపెనీలకు కట్టబెట్టి రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతులు ఆందోళనలు చేపడుతున్న గజ్వేల్ మాజీ సీఎం, ప్రస్తుత ఎమ్మెల్యే కేసీఆర్ పట్టించుకోకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు స్పందించి సమగ్ర సర్వేలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలలతో పాటు సరియైన పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ రాజ్ అధికారులు నల్ల బ్యాడ్జిలతో నిరసన

నవతెలంగాణ-నంగునూరు



నల్గొండ జిల్లాలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, తిరిగి వారిని వీధుల్లోకి తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ తరపున ఇచ్చిన పిలుపు మేరకు నంగునూరు మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జి ధరించి విధులకు హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు

బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలి

-తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి

నవతెలంగాణ-రాయపోల్



తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు ప్రవేశపెట్టినట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి అన్నారు. గురువారం మెదక్ డివిజన్ పరిధిలో గల దొమ్మాట బ్రాంచ్ పోస్టాఫీసు ఆవరణలో తపాలా శాఖ ఆధ్వర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశం నిర్వహించారు. తపాలా శాఖలో ప్రమాద భీమా పాలసీ తీసుకుని మే నెలలో ప్రమాదవశాత్తు మృతి చెందిన అల్వాల్ గ్రామానికి చెందిన పుల్ల పరశురాములు భార్య పుల్ల లావణ్యకు రూ. ముప్పై లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి అందించారు. ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలోని ప్రజలకు తపాలా భీమా పాలసీలపై అవగాహన కల్పించారు. కేవలం రోజుకి రూ. 2 చెల్లించడం ద్వారా 15 లక్షల ప్రమాద భీమా పాలసీ పొందవచ్చని గ్రామీణ ప్రాంతాల్లో భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోస్ట్ మాస్టర్లకు సూచించారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకా లపై ఒక్కొక్కటిగా సమావేశంలో వివరించారు. మెదక్ సౌత్ సబ్ డివిజ నల్ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్, ఐపీపీబి మెదక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, నివాభూప ఏరియా మేనేజర్ అర్జున్, స్టార్ సౌత్ జోనల్ హెడ్ నవీన్ కుమార్ రెడ్డి, మెయిల్ ఓవర్సీర్లు వెంకటకృష్ణ, విజయ్, దొమ్మాట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శంకర్,అల్వాల్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కరీం బెగ్, మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి నాంది ఐలమ్మ



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య

నవతెలంగాణ-కొండపాక

సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య తెలిపారు. గురువారం కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో రజక సంఘం కార్యాలయం వద్ద సిపిఐ(ఎం), రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి పునస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలను ఎదురించి ఐలమ్మ తిరుగుబాటు వలన చాలామంది మహిళలు సాయుదులు కావడానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఐలమ్మ, కమ్యూనిస్టు కార్యకర్తలు ధాన్యానికి రక్షణగా నిలబడింది దొరల గుండాలు కళ్ళం దగ్గరికి రావడంతో ఐలమ్మ కొంగు నడుముకు చుట్టి రోకలి బండ చేతబట్టి వారిపై దాడికి పాల్పడి వీరోచితంగా పోరాడిందని మరోపక్క కమ్యూనిస్టు కార్యకర్తల దాటికి గుండాలు తట్టుకోలేక ధాన్యాన్ని వదిలిపెట్టి పారిపోయారని తెలిపారు.ఆ తెగువ తో మహిళల్లో మరింత స్ఫూర్తిని రగిలించిందని సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పెరుగు కొమురయ్య, కొమురవెల్లి కనకయ్య ఉడతల సంజీవ్, పోశయ్య, పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపు గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి సరిపడ మందులు ఇచ్చారు. రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది నిర్లక్ష్యం చేయకుం డా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కార్యాల యంలో మెప్మా మహిళ సంఘాలు నిర్వహించి లోని రీసైకిలి ంగ్, రియుస్ వస్తువుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ నరసయ్య, కౌన్సిలర్స్ వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రజిత గౌడ్, కోఆప్షన్ సభ్యులు, మెడికల్ ఆఫీసర్ బల్ బీర్ సింగ్, డాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు పరిశీలన

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట

బుధవారం పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పర్యటించి రూ.40 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సింగ్ కళాశాలలో తరగతి గదులు, ల్యాబ్స్, హస్టల్ సౌకర్యం అన్ని జీ3 భవనంలో, ప్రక్కనే వంట గదిని సైతం నిర్మిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కి తెలిపారు. కళాశాలలోపల, ఆవరణ మొత్తం కలియ తిరిగారు. ఈ కళాశాలకి ముందు భాగంలో ఉన్న పట్టా భూమికి సంభందించిన కోర్టు కేసు వివరాలను తనకు తెలియజేయాలని అర్బన్ తహసీల్దార్ సలీం కు సూచించారు. కళాశాల నిర్మాణంలో జాప్యం వలన సిద్దిపేట పట్టణంలో పాత మాతా, శిశు ఆసుపత్రిలో కళాశాలను నడుపుతున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ లిల్లి మేరీ కలెక్టర్ కి తెలిపారు. ఈ అకాడమిక్ సంవత్సరం ముగిసేలోపు ఈ భవనం మిగతా పనులు సైతం వేగంగా పూర్తి చెయ్యాలని ఆర్ ఎస్ కన్ స్ట్రక్షన్ నిర్మాణ ఏజెన్సీ వారిని ఆదేశించారు. ఎన్సాన్పల్లి గ్రామ పరిధిలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రక్కన 50 పడకల



ప్రభుత్వ ఆయుష్ వైద్యశాల భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. భవన పనులు దాదాపు పూర్తికావచ్చాయని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. లోపల అయా విభాగాలను పరిశీలించారు. ఈ ఆసుపత్రి లో ఆయుష్, హెూమియో, యూనాని వారి సేవల కు సంభందించిన అన్ని రకాల మౌలిక వసతులు, ఫర్నిచర్, ల్యాబ్స్ పరికరాలు, ఇతర మొత్తం సౌకర్యాలు సమకూర్చి ప్రారంభానికి సిద్దం చెయ్యాలనీ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే మార్గంలో కొంత భూసేకరణ సమస్యలు ఉన్నట్లు తెలుపగా దీనికి సంభందించిన ప్రపోజల్ సిద్దం చేసి తన దృష్టికి తేవాలని అర్బన్ తహసీల్దార్ సలీంకు తెలిపారు. అనంతరం ప్రక్కన గల కేంద్రియ ఔషధ గిడ్డంగి భవనాన్ని సైతం పరిశీలించారు. మెదక్-ఎల్కతుర్తి నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డు మధ్యలో కల్వర్టు నిర్మాణం చెయ్యనందున ఒకవైపు వర్షపు నీరు నిలిచి వ్యవసాయ దారులకు తీవ్ర నష్టం వస్తుందని దీనికి కల్వర్టు నిర్మిస్తే నీరు వెళ్ళడానికి అవతలి వైపు భూస్వాములు ఒప్పుకోవడం లేదనే విషయాన్ని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకురాగా కల్వర్టు నిర్మాణం చేపట్టి దారి వెంబడి ఏ ఒక్కరికి నష్టం కలగకుండా రోడ్డు వెంబడి ప్రక్కకు పెద్ద మోరి నిర్మించాలని, ఈ నీరు నేరుగా పెద్ద కాలువలో కలిసే విదంగా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే ఈఈ మురళి కృష్ణ కి తెలిపారు. కేంద్ర ఔషద గిడ్డంగిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇక్కడ నుంచి జిల్లాలోని అన్ని పిఎచ్ సి, సిఎచ్ సి లకు మెడిసిన్ సరఫరా చేస్తున్నట్లు ఫార్మసిస్ట్ వెంకట్ కలెక్టర్ కి తెలిపారు. అన్నింటిని పరిశీలించారు. కంప్యూటర్ లో మెడిసిన్ డిస్ట్రిబ్యూషన్, గిడ్డంగిలో ఉన్న మెడిసిన్ వివరాలు, ఎక్స్పైరి అయ్యే మెడిసిన్ వివరాలు ఎలా తెలుస్తాయని పూర్తి వివరాలను ఆపరేటర్ ని అడగ్గా ఎక్స్పైర్ అయిన, అయ్యే మెడిసిన్ వివరాలను రోజు చెక్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీనివాస్, డిఈ విశ్వప్రసాద్, అర్బన్ తహసీల్దార్ సలీం తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు బయలుదేరిన విద్యుత్ జేఏసీ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

విద్యుత్ ఆర్టిజన్ కార్మికు లను క్రమ వర్గీకరణ చేయా లని విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరా బాదులోని విద్యుత్ సౌధ వద్ద తలపెట్టిన ధర్నాకు మర్కుక్ సెక్షన్ జేఏసీ నాయకులు గురువారం తరలారు. ఈ సందర్భంగా విద్యుత్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ వేళ్ల తరబడి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరినీ వెంటనే విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కింది స్థాయిలో సంస్థలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్లు, ఫీల్డ్ ఆర్టిజెన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల పనిచేసి ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్న కార్మికులందరినీ విద్య అర్హతను బట్టి డిప్లమా చేసినవారికి సబ్ ఇంజనీర్లుగా, ఐటిఐ చేసిన వారికి జేఎల్ఎ ంలుగా విద్యుత్ సంస్థలో క్రమబద్ధీకరించాలన్నారు. గత ప్రభుత్వం ఎన్నోసార్లు అసెంబ్లీలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను విలీనం చేశామని క్రమబ ద్ధీకరిం చామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారన్నారు. ఆర్టిజన్ అనే నామకంణం చేసి అటు కాంట్రాక్టు ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా చేశారన్నా రు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు మరాఠీ కృష్ణ మూర్తి, మర్కుక్ సెక్షన్ అధ్యక్ష కార్యదర్శులు కొంతం నర్సింలు, పొట్టోళ్ల దాసు, బుచ్చిరెడ్డి ,తదిత రులున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన



నవతెలంగాణ-సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి రైతు మార్కెట్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు చేప్యాల సంతోష్, పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భానులు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధంగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు. స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట ప్రభుత్వం పేద విద్యార్థులను పై చదువులకు దూరం చేస్తుందని అన్నారు. పెండి ంగ్ లో ఉన్న బకాయిలను విడుద ల చేయాలని డిమాండ్ చేశారు. జాప్యం చేస్తే జిల్లా కలెక్టరేట్ ల ముందు దీక్షలకు కూర్చుంటమని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ నాయకులు షారుక్, సంతోష్, అజయ్, వరుణ్, నవదీప్, నరేష్, పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు అన్ని రకాల ఏర్పాట్లు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -దుబ్బాక



త్వరలో మొదలయ్యే బతుకమ్మ పండుగకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు, లచ్చపేట కట్టను మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఎస్ఐ గంగరాజు, విద్యుత్తు ఏడీఈ పాండరితో కలిసి బతుకమ్మ ఘాట్లను పరిశీలించారు. ఘాట్ల వద్ద విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లు బిగించాలని సూచించారు. మెట్లకు సమీపంలో నిమజ్జనం చేసిన గణేష్ ప్రతిమలను, చుట్టూరా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. పోలీసు శాఖ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్ఐకి సూచించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ కైలాష్, మున్సిపల్ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

పోషకాహార లోపం చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ

- మండల వైద్యాధికారి డాక్టర్ మహారాజ్

నవతెలంగాణ- రాయపోల్



పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తిం చి వారిని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాయపోల్ మండల వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు వైద్యం, పోషకాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో నిత్యం ఐదేళ్ల లోపు చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించా లన్నారు. పిల్లలలో పోషకాహారా లోపం, తక్కువ బరువు ఉన్న పిల్లల్లోని ఆరోగ్య లోపాలను గుర్తించి వారిని సాధారణ స్థాయికి తీసుకురావడానికి పరీక్షించడం జరిగిందన్నారు. రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 19 మంది పిల్లలను గుర్తించి వారి సాధారణ బరువు పెరగడానికి ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్తలు తీసుకో వాలని అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారం పిల్లలకు ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచిస్తూ వైద్యం అందించి మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు అనురాధ, షబానా, అంగన్వాడీ టీచర్‌లు, ఆరోగ్య సిబ్బంది మాతృమూర్తులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం నడుం బిగించిన యువత

- ఇంటింటికి తిరుగుతూ సహాయ నిధి సేకరణ

నవతెలంగాణ-నంగునూరు



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అపార నష్టం ఏర్పడడంతో వరద బాధితుల కోసం సహాయ నిధిని సేకరణ చేసేందుకు యువకులు ఇంటింటా తిరుగుతున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన యువకులు గత వారం రోజుల నుంచి వీధుల్లో ఉన్న అన్ని ఇళ్ల తిరుగుతూ వరద సహాయ నిధిని అడుగుతున్నారు. సేకరించిన సహాయ నిధిని సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తామని గ్రామస్తులు తెలిపారు. యువకులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ప్రతి ఇంటికి తిరుగుతూ సహాయ నిధినీ పోగు చేస్తున్నారు. ఇందుకోసం గ్రామస్తులు సహకరిస్తూ తమకు తోచనంత యువకులకు అందిస్తున్నారు. సహాయ నిధి కోసం యువకులు ముందుకు వచ్చి నిధిని సేకరణ చేయడం పట్ల పలువురు యువతను అభినందించారు.

బాలల హక్కుల పై అవగాహన



- జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు
- చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ , రేసిడెన్సియల్ బాయ్స్ స్కూల్‌లో గురువారం బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన ఆధ్వర్యంలో బాలల రక్షణ ,సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో ఆక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్ బాల కార్మికుల గురించి, చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించారు . అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధి బాయికా డి లక్ష్మణ్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాల బాలికల యొక్క రక్షణ ,సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు .చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబా టులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ సుజాత ,ఉపాధ్యాయులు శ్రీనివాస్ , పర్శారాములు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మాజీ ఎంపీపీ లచ్చవ్వ మృతి



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు లింగంపల్లి లచ్చవ్వ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. లింగంపల్లి లచ్చవ్వ 1995 నుంచి 2000 లో నర్మెట గ్రామపం చాయతీల నుంచి ఎంపీటీసీ గా గెలుపొంది ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టారు. టీడీపీ హయాంలో కేసీఆర్ రవాణా శాఖ మంత్రి ఉండగా నంగునూరు మహిళ జనరల్ స్థానంలో ఎస్సీ కోటాలో గెలిచిన ఎంపీటీసీ లచ్చవ్వను మండల అధ్యక్షులుగా నియమించారు. టీడీపీ తో పాటు కేసీఆర్ వెంట ఉంటూ తెలంగాణ ఉద్యమంలో ఆమె పాల్గొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె మృతి చెందారు. లచ్చవ్వ మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపారు.

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



- డీఐఈఓ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి (డి ఐ ఈ ఓ) రవీందర్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) లో గురువారం ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్త్రీలు, బాలికలపై జరుగుతున్న హింస దాడులను విద్యార్థులు ఐలమ్మ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదిరించాలని సూచించారు. ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ కనుక చంద్ర ంలు.. ఐలమ్మ దొరలను ఎదిరించి బలహీన వర్గాలకు, సమాజానికి ఆదర్శంగా నిలిచిన తీరును కళ్లకు కట్టినట్లు వివరించారు. అనంతరం ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి అండర్ 19 బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఎస్జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన సమ్మయ్య అధ్యాపకులు దేవయ్య, సుధాకర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నగేష్, క్రీడా సహాయకులు వెంకటేష్, అధ్యాపకులు రఘురాజ్, రాజ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడల ఇన్చార్జులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ -రాయపోల్



రైతులు ఒకే రకమైన పంటలు పండించే బదులు పంట మార్పిడి చేస్తూ వాణిజ్య పంటలు పండిస్తూ ఉత్పత్తి పెంచుకొని లాభాలు పొందాలని ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి నరేష్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు అన్నారు. గురువారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన నాణ్యమైన, బరువైన గెలల దిగుబడి పొందవచ్చు. ఆడ పుష్పాలు అధికంగా వచ్చి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.మూడేళ్ల దాటిన తోటలకు చెట్టుకు 2.5 కిలోల యూరియా, 3 కిలోల సూపర్ ఫాస్పేట్ 2 కిలోలా పొటాష్ వేయాలని సూచించారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం.గెలల ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది. 2025 జూన్ నాటికి నంగునూరు లో మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందన్నారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఐదేళ్ల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చు. దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు. మొక్కజొన్న, వేరుసెనగ, పప్పు, ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత, రైతులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రోగ్రాంలో ప్రోటోకాల్ వివాదం

- శ్రీనివాస్ రెడ్డిని వేదిక పైకి పిలవడంతో బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పరస్పర నినాదాలు
- రసాభాసగా మారిన చెక్కుల పంపిణీ కార్యక్రమం




నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో గురువారం రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖల,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మొక్కను బహుకరించి శాలువాతో, ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేనేత నూలు పోగుల దండతో, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,పలువురు కౌన్సిలర్లు మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని వేదికపైకి ఆహ్వానించగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓడిపోయిన, ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తిని వేదికపైకి ఎలా ఆహ్వానిస్తారని మంత్రిని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈ క్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు పరస్పరం నినాదాలు చేశారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.తీవ్ర నిరసనల మధ్యనే దుబ్బాక నియోజకవర్గ పరిధిలో మంజూరైన 385 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యే తో కలిసి మంత్రి సురేఖపంపిణీ చేసి మాట్లాడారు.తమ ప్రభుత్వం ఎమ్మెల్యే,ఎంపీ ల గౌరవాలకు ఎలాంటి భంగం కలిగించలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అధికారిక కార్యక్రమాల్లో స్టేజి పైకి పిలవలేదని, అప్పుడు గుర్తుకురాని ప్రోటోకాల్ ఇప్పుడు గుర్తొచ్చిందా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సిద్దిపేట ఆర్డీవో సదానందం, నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్వోలు వెంకటరెడ్డి, వీరేష్ మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ కైలాష్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 25ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి

నవతెలంగాణ-సిద్ధిపేట



ఉపాధ్యాయుల హేతు బద్దీకరణ జీవో 25ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జీవో 25ను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏఓకి, జిల్లా విద్యాశాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వము ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి రేషనలైజేషన్ జీవో 25 ను విడుదల చేసిందని, ఈ జీవో పూర్తిగా అశాస్త్రీయమైనదని, ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి, ప్రయివేటు పరం చేయడంలో కుట్రలో భాగంగానే విడుదల చేశారని అన్నారు. ఐదు తరగతులు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎట్లా అందుతుందో ప్రభుత్వము ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపా ధ్యాయుని పోస్టును, ప్రతి తరగతికి ఒక టీచర్‌ను ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుణ్ణి కేటాయిం చాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సబ్జెక్టు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జానకి రాములు, నర్సింహా రెడ్డి, నరేందర్, శివాజీ, సత్యకృష్ణ, మల్లేశం, మిరుదొడ్డి మండల అధ్యక్షులు రాంచంద్రం పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

- జిల్లా అదనపు డీఆర్డీఓ బాలకృష్ణ
- దౌల్తాబాద్ మండలంలో సామాజిక తనిఖీ ప్రజా దర్బార్





నవతెలంగాణ-రాయపోల్

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధి కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించి జీవనోపాధి ఇవ్వడం జరుగుతుందని ఆ పథకంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సహించేది లేదని సిద్దిపేట జిల్లా అదనపు డీఆర్డీఓ పిడి బాలకృష్ణ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం.. దౌల్తాబాద్ మండలంలో 2023-24 లో జరిగిన 620 పనులకుగాను రూ.3.16 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఈ పనుల పై 14 వ విడత ఈ నెల 19 నుంచి 25 తేదీ వరకు సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. దానిలో భాగంగానే మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనకి ప్రజా వేదిక నిర్వహించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన సామాజిక తనిఖీలు సామాజిక తనిఖీ బృందం దృష్టికి వచ్చిన సమస్యల పై చర్చించి జరిగిన తప్పులను సరిదిద్దడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వివిధ గ్రామాలలో వెలువడిన సమస్యలపై జరిమానా, రికవరీ రూ.75,300 చేశామన్నారు. సామాజిక తనిఖీలు వెలువడిన సమస్యలు పొరపాట్లు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. పేద ప్రజల ఉపాధి కల్పన కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని నీరుగాచే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివాజీ, క్వాలిటీ కంట్రోలర్ సంతోష్, ఇంచార్జ్ ఎంపీడీఓ గఫూర్ ఖాద్రి, సూపరిండెంట్ జైపాల్ రెడ్డి, ఏపీవో రాజు, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి రవి, సామజిక తనిఖీ డీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, విఎస్ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

28న సిద్దిపేట కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి సాయి రమాదేవి సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ కక్షిదారులు పగలు పట్టింపులకు పోకుండా, రాజీమార్గమే రాజ మార్గంగా కేసుల పరిష్కారానికి, రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 3700 కేసులో రాజీ కుదురుచడానికి గుర్తించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చేర్యాల మండల విద్యాధికారిగా రచ్చ కిష్టయ్య

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి, పెద్దరా జుపేట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రచ్చ కిష్టయ్య గురువారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో చేర్యాల మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి వైపు దృష్టి సారించాలి

-డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా


నవతెలంగాణ-బెజ్జంకి



మహిళలు మరింత ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఇందిర క్రాంతి పథం కార్యాలయంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా మండలంలోని అయా గ్రామాల వీఓఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, బ్యాంక్ లింకేజి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ సూచించారు. అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్డీఓ తెలిపారు. అడిషనల్ డీఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీఓ ప్రవీన్, ఎపీఎం నర్సయ్య, సీసీలు, అయా గ్రామాల వీఓఏలు హజరయ్యారు.

కోహెడ మండల విద్యాధికారిగా పద్మయ్య

నవతెలంగాణ-కోహెడ




మండల పరిధిలోని బస్వాపూర్ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆర్.పద్మయ్య గురువారం మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. కోహెడ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మహమూద్,ఉపాధ్యాయులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

బోసిపోయిన చిట్యాల ఐలమ్మ విగ్రహం

-జయంతి వేడుకలను విస్మరించిన వైనం

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా చిట్యాల ఐలమ్మను స్మరించుకుంటూ ప్రతి యేటా రజక సంఘ,అయా రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు జయంతి వేడుకలను నిర్వహిస్తారు. గురువారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం జయంతి వేడుకలకు నోచుకోక పూలమాలతో బోసిపోయింది. మండలంలోని రజక సంఘ,అయా రాజకీయ పార్టీల నాయకులు ఐలమ్మ జయంతిని విస్మరించడం చర్చనీయాంశంగా మారింది. విగ్రహధాత పెద్దోళ్ల శ్రీనివాస్‌ను చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను విస్మరించడంపై వివరణ కోరగా స్వంత ఖర్చులతో చాకలి ఐలమ్మ విగ్రహం నెలకొల్పానని, అందుబాటులో లేకపోవడం వల్ల జయంతి వేడుకలను నిర్వహించలేకపోయానని తెలిపారు.

పెండింగ్ పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక పెండింగ్ పనులు ఉన్నాయని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పనులు పూర్తి చేయలేదని దీంతో ప్రజలకు ఇబ్బందులు కలుగు తున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి కాలేదని చెప్పారు. పట్టణంలో ప్రధాన రోడ్డు పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా బీజేపీ పార్టీ నేతృతంలో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, స్థానిక నాయకుల నేతృతంలో పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు.

రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వం ఇచ్చిన రైతులకు రూ.2లక్షల రుణమాఫీ హామీని వెంటనే చేయాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాద్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాటాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి తక్షణమే 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి రైతుల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కొంతమంది రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.ప్రభుత్వం ఇచ్చి న మాట ప్రకారం వెంటనే రైతుల అందరి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుతో కలసి ప్రభుత్వం పై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నిరసన

నవతెలంగాణ-బెజ్జంకి



నల్లగొండ జిల్లాలో ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులపై వేటు వేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ప్రవీన్, సూపరిండెంట్ అంజయ్య, ఈజీఎస్ ఏపీఓ రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-దుబ్బాక



సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో, కొంతమంది పంచాయతీ కార్యదర్శులను అకార ణంగా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ సిద్దిపేట జిల్లా గ్రామ పంచాయతీ కార్యద ర్శుల ఫోరం అధ్యక్షుడు ఎల్.మురళి ఆధ్వర్యంలో ఈ నిరసన తెలిపారు. వెంటనే ఎంపీడీవో ,కార్యదర్శిలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మండల పంచాయతీ కార్యదర్శులు రఘురామకృష్ణ, పలువురు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవా లని ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. అక్బర్ పేట- భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తినడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ గురుక పరశురాములు తన సొంత డబ్బులతో గర్భిణీలకు సీమంతం, ఏడు నెలల పిల్లలకు అన్నప్రసన చేశారు. ఈ కార్యక్రమంలో తేజస్విని, గిరిజ, అంగన్వాడీ టీచర్లు సురేఖ, పద్మ , రేణుక, ఆశా వర్కర్లు స్వప్న, సుజాత, వీరమని, అరుణ,తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికల రక్షణకై చైల్డ్ హెల్ప్ లైన్

నవతెలంగాణ-దుబ్బాక



బాల బాలికల రక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పనిచేస్తుందని జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు తెలిపారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలలో బాల బాలికల హక్కులు వారి సంరక్షణ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయ బృందం,1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్, పలువురు పాల్గొన్నారు.

మండలాల్లో ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు







నవతెలంగాణ-బెజ్జంకి: బహుజన ఆత్మ గౌరవనికి ప్రతీక చిట్యాల ఐలమ్మని రజక సంఘ నాయకులు కొనియాడారు. గురువారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో రజక సంఘ అధ్వర్యంలో ఐలమ్మ జయంతి సందర్భంగా అమె విగ్రహాన్ని రజక సంఘ నాయకులు అవిష్కరించారు. చిట్యాల ఐలమ్మ విగ్రహానికి రజక సంఘ, కాంగ్రెస్ నాయకులు పూలమాలు వేసి ఐలభ్మ పోరాటాలను స్మరించుకున్నారు.రజక సంఘం గ్రామ యువజన అధ్యక్షుడు వర్కోలు బాపు రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య, వర్కోలు బాలయ్య, గణేష్, మల్లేశం, సంతోష్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొక్కుల సురేష్, మాజీ సర్పంచులు తాటిపాముల శ్రీనివాస్, గ్రామ బీజేపీ అధ్యక్షుడు పుల్లూరి నవీన్ చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దిపేట: తెలంగాణ వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 129 జయంతి సందర్భంగా పట్టణ సిరిసిల్ల రోడ్‌లో గల ఐలమ్మ విగ్రహానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సులు పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ పోరాటము అందరిలో చైతన్యం నింపింది అన్నారు. ప్రతి మహిళ కూడా ఆమె లాగా ఆపదలో ఉన్నప్పుడు ధైర్యంతో పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత-శ్రీహరి, ఇంచార్జ్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగత్ కుమార్ రెడ్డి, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్ రూరల్: వీరనారి చిట్యాల ఐలమ్మ ధైర్య సాహసాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎఫ్డీసీ చైర్మెన్, నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం ఐలమ్మ 129 వ జయంతిని ప్రజ్ఞాపూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుషం ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన వీర వనితగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మహిళల పట్ల గౌరవం మర్యాద పదాలకు నిర్వచనం చిట్యాల ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎన్.సి రాజమౌళి, వైస్ చైర్మెన్ జక్కియోద్దీన్, మున్సిపల్ కమీషనర్ నర్సయ్య, కౌన్సిలర్లు బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, బబ్బురి రజిత గౌడ్, రజక సంఘం అధ్యక్షులు మెతుకు నరసింహులు, కనకరాజు, దుర్గాప్రసాద్, చంద్రం, సాయిబాబా, నాయకులు, పాల్గొన్నారు.

చేర్యాల: చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాటి రజాకార్లకు వ్యతిరేకంగా దోపిడి దౌర్జన్యాలపై భూమి, భుక్తి కోసం పోరాటం చేసిన ఐలమ్మ ను మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, కౌన్సిలర్స్ మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, పార్టీ కార్యదర్శి బురగోని తిరుపతిగౌడ్, నాయకులు మంచాల కొండయ్య పాల్గొన్నారు.

అర్జునపట్ల గ్రామంలో నేటి ఆడ పిల్లలు చిట్యాల ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని చేసే పనిలో తెగువ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని శరణ్య ఐలమ్మ వేషాదారణతో అద్భుతంగా ధీరత్వాన్ని ప్రదర్శించింది. విద్యార్థులు నాటి పోరాట పటిమను పాట రూపంలో ఆలపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాడడమే కాకుండా స్త్రీ అబల కాదు సబల అని భూస్వాముల దొరతనాన్ని ఎదురించిన వీర ధీర వనిత తెలంగాణ బిడ్డ చాకలి ఐలమ్మ అని అన్నారు. మూర్తి నిర్వహించగా ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, గంగ ప్రసాద్, సరిత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు..

మర్కుక్: చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో యువతి, యువకులు ముందుకు సాగాలని రజక సంఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు రజక అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ లో ప్రదాన కూడలి తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మర్కుక్ మండల కేంద్రంలో రజక సంఘం అధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, రజక సంఘం నాయకులు సీనియర్ నాయకులు లింగ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు సతీష్ గౌడ్, ర్యాకం బాబు, రజక సంఘం సభ్యులు పాపోళ్ల రాజు, కర్రోళ్ల నవీన్, కొండల్, తదితరులున్నారు.











మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో రజక సంఘం అధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశోక్, తిరుపతి, చంద్రం, తదితరులున్నారు.

గజ్వేల్: సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్య సాహసాలు, మహిళలకు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అన్నారు. 129 వ చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో ఆమెకి ఘన నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం వేట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ పౌరుషం ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పినాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కియోద్దీన్, మున్సిపల్ కమీషనర్ నర్సయ్య కౌన్సిలర్లు బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పంబాల అర్చన శివకుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో: అణిచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటనా పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని 129 వ జయంతి సందర్భంగా గురువారం ప్రజ్ఞాపూర్‌లో దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక, సాంస్కృతిక, అస్థిత్వ ఉద్యమంలో, స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు. బలహీన వర్గాలు, నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్‌లో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. నిఖత్ అంజుమ్ మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి మహిళా శక్తిని చాటారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ గణపతి రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. డి.వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో: ప్రజా ఉద్యమాలకు చిట్యాల ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ పని చేసిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం ఐలమ్మ 120 వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో రజక భవనం వద్ద ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయాలకు అడ్డంగా నిలబడి ఎదిరించిన వీర వనిత ఐలమ్మ ను కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు మరువరన్నారు. రజకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, రజక సంఘం నాయకులు శ్రీధర్, రాజయ్య, పాల్గొన్నారు.

మద్దూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి












ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ స్ఫూర్తి ఎనలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు: చిట్యాల ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని అన్ని గ్రామాల్లో, రజక సంఘం మండల అధ్యక్షుడు కనకరాజు ఆధ్వర్యంలో మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో ఐలమ్మ విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . మండలంలోని అన్ని గ్రామాల రజక సంఘం అధ్యక్షులు రజకులు అందరు కలిసి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కనకరాజు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కొంగు నడుమున చుట్టి కొడవలి చేత పట్టి దొరల గుండెలో బడా భాగ్నిల రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చిట్యాల ఐలమ్మ అని అన్నారు. రజకులు నాపై పెట్టిన నమ్మకానికి రజక సంఘం బలోపేతానికి అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ భూపాల్ రెడ్డి, సత్యనారాయణ, వీరేశం గౌడ్, మండల రజక కమిటీ సభ్యులు, రజకులు తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట: అక్కన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అక్కన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ అన్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, లింగంపల్లి సారయ్య, బందారం రాజయ్య, బందారం శ్రీనివాస్, అనిల్, పచ్చిమట్ల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దంపతులకు ముత్యాల తలంబ్రాలు అందజేత

నవతెలంగాణ-గజ్వేల్



ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి దంపతులకు గురువారం భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు స్వామి వారి రామకోటి రామరాజు అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లా డుతూ భద్రాచల ముత్యాల తలంబ్రా లు అందుకో వడం ఎన్నో జన్మల పుణ్యఫలమో అన్నారు. లక్షల మందికి అందజేయడం మామూలు విషయం కాదన్నారు. రామకోటి రామరాజు గత 25 ఏళ్ల నుంచి చేస్తున్న నిస్వార్ధ రామభక్తి అమోఘం అన్నారు.